
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శుక్రవారం 25, ఆగస్టు 2023 16 పేజీలు


2వ పేజీలో...

ఖమ్మంలో అధునాతన సౌకర్యాలతో..

# ఆర్టీసీ ఏసీ కన్వెన్షన్ సెంటర్

రూ.40 కోట్లు అవుతుందని ఆర్టీసీ అంచనా
2వేల సీట్లతో భారీ ఫంక్షన్ హాల్
కమర్షియల్ కాంప్లెక్స్ కూడా నిర్మించాలని నిర్ణయం
ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నిర్మాణానికి నిర్ణయం

ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :
ఖమ్మం పట్టణ నడిబొడ్డున బస్టాండ్ ఆవరణలో సరికొత్త హంగులతో అత్యాధునిక సదుపాయాలతో టీఎస్ఆర్టీసీ


2 లో..

దివ్యాంగులను స్వశక్తులను చేయడమే..

# ప్రభుత్వ ధ్యేయం

-రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ.10వేల కోట్లు ఆసరా పింఛన్లు చెల్లిస్తున్నాం
-వాణిజ్య, గృహ వసరాలకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం
- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త:
దివ్యాంగులను స్వశక్తులను చేసేందుకు జూన్ మాసం నుండి పింఛన్లు పెంచినట్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ, కారుణ్య నియామకాలు, జిఓ నెం.58 కింద ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ, ఎస్సీ సంక్షేమశాఖ ద్వారా ఇంటి పట్టాలు పంపిణీ, దివ్యాంగులకు 3016 నుండి 4016లకు పెంచిన మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 13770 మంది దివ్యాంగులకు పెంచిన పింఛన్లు ద్వారా లబ్దిపొందుతున్నారని చెప్పారు. కరోనా విళయతాండవంలో ప్రభుత్వానికి ఆదాయం తగ్గినప్పటికి ఆసరా, కళ్యాణలక్ష్మి పథకాల ద్వారా ఆర్థిక సాయం అందించామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ.10వేల కోట్లు ఆసరా పించన్లు చెల్లిస్తున్నామని చెప్పారు.

రేగా, పొదెం మధ్య..

# వాగ్వాదం

రసాభాసగా మారిన చెక్కుల పంపిణీ



-సమయమనం కోల్పోయిన ఇరువురు ఎమ్మెల్యేలు
-ప్రజాప్రతినిధులు అని మర్చిపోయి దుర్భాషలతో విమర్శలు
-భౌతికదాడులకు సైతం తెగబడిన కార్యకర్తలు
-విస్మయానికి లోనైన లబ్దిదారులు


2లో...

భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం మండలాలకు చెందిన వెనుకబడిన తరగతుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఇరువురు ఎమ్మెల్యే వాగ్వివాదంతో రసాబసగా జరిగింది. వివరాలలోకి వెళితే .. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన వెనుక తరగతులకు రూ.1లక్ష రుణ సదుపాయం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి రుణం కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నుండి చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలకు చెందిన 170 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున మొత్తం రూ.1.7 కోట్ల నగదును చెక్కుల రూపంలో రేగా కాంతారావు ముఖ్యఅతిధిగా హాజరై పంపిణీ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు, స్థానిక



తుమ్మల మా పార్టీలోకి వస్తే..

# కాదనం



కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి సంచలన వ్యాఖ్యలు
బంగారు తెలంగాణా అంటే అమ్ముకోవడమేనా
కేంద్ర మాజీ మంత్రి రాష్ట్ర మాజీ మంత్రికి ఆహ్వానం
పల్లెనిద్రలో భాగంగా గుండాలలో సుడిగాలి పర్యటన

2లో...

గుండాల, ఆగస్టు 24 ప్రభాతవార్త :
బిఆర్‌యస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే కాదనం.. స్వాగతిస్తామని కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి అన్నారు. మండలంలో పల్లె నిద్రలో భాగంగా గురువారం ఆమె విస్తృతంగా పర్యటించారు. ఇటీవల వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో పర్యటించి సహాయ సహకారాలు అందించి ప్రజల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. జగ్గాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ మంత్రి


16లో..

## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి

సకాలంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలి...
వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

సిఆర్‌పిఎఫ్ భూమిలో వెలసిన..

# గుడిసెలు


4లో...

అడ్డుకున్న పోలీసులు
-బాధితులు, పోలీసులకు మధ్య వాగ్వాదం
-కొద్దిసేపు నెలకొన్న ఉద్రిక్తత


16లో..

## వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

-ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికి జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి
-పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్

## దివ్యాంగులను స్వశక్తులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి..)

ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో దివ్యాంగులకుచ, వయోవృద్ధులకు, ఒంటరి మహిళలకు, కల్లుగీత కార్మికులకు, బోదకాలు భాదితులకు, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు పించన్లు ఇస్తున్నామని చెప్పారు. రైతుబంధు పథకం ద్వారా రైతులకు ఈ సంవత్సరం రూ.72వేల కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రుణమాఫీలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.32వేల కోట్లు మాఫీ చేసినట్లు చెప్పారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల క్రింద 12లక్షల మందికి ఆర్థిక సహాయం అందించినట్లు మంత్రి పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో 7778 మెగావాట్ల సామర్థ్యం ఉన్న విద్యుత్‌ను రాష్ట్ర ఏర్పాటు తదుపరి 18 వేల మెగావాట్లకు పెంపు వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. వాణిజ్య, గృహా అవసరాలకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని చెప్పారు. మిషన్ భగీరథ ద్వారా మారుమూల తండాలు, గూడేలకు సురక్షిత మంచినీరు అందిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్లుగా భావించి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ఐడిఓసీ కార్యాలయాన్ని సుందరంగా నిర్మించుకున్నామని చెప్పారు. పేదరికంలో అట్టుడుగున్న ఎస్సీల అభివృద్ధికి దళితబంధు పథకాన్ని చేపట్టామని, మొదటి విడతలో 421 మంది లబ్దిదారులకు, రెండో విడతలో నియోజకవర్గానికి 1100 మందికి ఒక్కొక్కరికి 10 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. బీసీలు ఆర్థికాభివృద్ధికి తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా నియోజకవర్గానికి 300 మందికి ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. పోడు సమస్య పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల మందికి పోడు పట్టాలు అందిస్తే మన జిల్లాలోనే 1.50 లక్షల మందికిపైగా పోడు పట్టాలు అందించామని చెప్పారు. జిల్లాకు నూతన కలెక్టర్‌గా వచ్చినప్పటికి గోదావరి వరదల్లో ప్రజలకు విశేష సేవలు అందించారని ముఖ్యమంత్రి అభినందించారని, వరద సహాయక చర్యలు భేష్ అని మంత్రి జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. మూడో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహించినప్పటికి ప్రజలకు ఎలాంటి ప్రాణహాని రాకుండా, ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించుటలో మీ సేవలు అభినందనీయమని మంత్రి అభినందించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో జిల్లాను అద్భుతంగా ముందకు తీసుకుపోవాలని, సంకేమ, అభివృద్ధి అపకుండా ముందుకు పోదామని ఆదర్శంగా నిలపాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ.. జిల్లాలోని 481 గ్రామపంచాయతీల్లోని 349 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తున్నారని వారిలో 261 మంది 4 సంవత్సరాలు సేవా కాలం పూర్తి కాగా ఎవాల్యుయేషన్ పూర్తి చేసిన 100 మందిని క్రమబద్ధీకరింనట్లు చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ మరణించిన 26 మంది కుటుంబ సభ్యులకు కారణ్య నియామకాలు ద్వారా జూనియర్ సహాయకులు ఉత్తర్వులు అందజేసినట్లు చెప్పారు. జీఓ నెం.58 ద్వారా ఎంపిక చేసిన 154 మందిలో 15 మందికి క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ చేశామని, మిగిలిన 139 పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న ఎస్సీలకు ప్రభుత్వ మారదర్శకాల మేరకు విచారణ నిర్వహించామని, వారిలో 37 మందికి క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేస్తున్నామని, 98 మంది దరఖాస్తులు ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో 119231 మందికి పించన్లు రూపేణా ప్రతి నెలా 28.33 కోట్లు చెల్లిస్తున్నామని, వారిలో 13770 మంది దివ్యాంగులకు ప్రభుత్వం పెంన ఫించన్లు 4016లు మంజూరు పత్రాలు అందజేసినట్లు చెప్పారు. అనంతరం జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులకు, కారుణ్య నియామకాలు పొందిన వారికి, జీఓ నెం.58 ద్వారా ఎస్సీలకు ఇంటి పట్టాలు, దివ్యాంగులకు పెంచిన పించన్లు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం, ఇల్లందు శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు, హరిప్రియ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరావు, జడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కొత్తగూడెం, ఇల్లందు మున్సిపల్ చైర్మన్‌లు కాపు సీతాలక్ష్మి, డి.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్లు రాంబాబు, డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల మా పార్టీలోకి వస్తే.. కాదనం

(మొదటి పేజీ తరువాయి..)

బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నేత తుమ్మల నాగేశ్వరావు కాంగ్రేస్ పార్టీలోకి వస్తారంటూ గత కొంత కాలంగా ప్రచారం జరుగుంతుదని తుమ్మల నాగేశ్వరావు కాంగ్రేస్ పార్టీలోకి వస్తానంటే కాదని కాంగ్రేస్ పార్టీ గంగానది లాంటిదని ఎవరు వస్తానన్నా ఆహ్వానిస్తామని కాంగ్రేస్ పార్టీ సీనియర్‌నేత ఖమ్మం మాజీ ఎంపి కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి అన్నారు. బిఆర్‌యస్ ప్రభుత్వంపై కేసీఆర్ పరిపాలనపై రేణుకా చౌదరి నిప్పులు చెరిగారు. బంగారు తెలంగాణా అంటే భూములు అమ్ముకోవడం అప్పులు చేయడమేనా అని ప్రశ్నించారు. ప్రతేక తెలంగాణా వస్తే నీళ్ళు, నిధులు, నియామకాలు ఉంటాయని కేసీఆర్ చెప్పిన మాయమాటలు విని రెండు పర్యాయపదాలు అధికారాన్ని కట్టబెడితే నీ కుటుంబం బంగారమైందని నీ కుటుంబం బంగారమైందని ఏసామాజిక వర్గం బాంగారమైందని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో మా క్రాంగ్రేస్ పార్టీకి చెందిన 6 ఎంఎల్‌ఏలను కొనుగోలు చేయడానికి నీదగ్గర డబ్బులు ఉన్నాయి కానీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యాడని దుయ్యపట్టారు. ఈ దరిద్రపు పరిపాలన మాకొద్దంటు ప్రజలు ఛీ కొడుతున్నారని ఖబర్దార్ కేసీఆర్ చేత కాకపోతే తప్పుకో మా ప్రజలను మేం పాలించుకుంటాం అని ధ్వజమెత్తారు. కాంగ్రేస్ పార్టీ దేశానికి పునాదులు వేసి తెల్లదొరలను తరిమికొట్టిన ఘనత మా పార్టీకి ఉందన్నారు. దొంగ సర్టిఫికెట్లతో పార్లమెంట్లఓ కొందరు అడుగుపెట్టి దేశాన్ని పాలించడం దురదృష్టకరమన్నారు. ఖమ్మం జిల్లాలో మీ మంత్రి ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే ప్రజలు ముందు మాయమాటలు చెప్పడంతప్ప పంటలకు గిట్టుబాటుబాటు ధర కల్పించలేక ఇక దేశాన్ని ఏలుతానని కేసీఆర్ బయలు దేరడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంట్‌లో బిజేపీకి సపోర్టు చేసి ఇప్పుడు మాయమాటలు చెప్పి మళ్ళీ గెలవాలని బయలు దేరాడని ఎవరూ నమ్మవద్దని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెంబోయిన ముత్తయ్య, కోడెం ముత్యమాచారి, కృష్ణారావు, కల్తి జోగయ్య, బట్టా విజయ్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**ఐడిఓసి సుందరీకరణ పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**సెప్టెంబర్ 8న సిఎం కేసిఆర్ చేతుల మీదుగా ఐడిఓసి ప్రారంభం**

**సమీకృత కలెక్టరేట్ నిర్మాణంపై రివ్యూ నిర్వహించిన కలెక్టర్**



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

జిల్లాలో నిర్మిస్తున్న సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత ఆర్‌అండ్‌బి అధికారులను, కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్థానికంగా నిర్మాణం అవుతున్న సమీకృత కలెక్టరేట్ పనులను, కలెక్టర్ పరిశీలించి, కలెక్టరేట్ నిర్మాణం, సుందరీకరణపై రివ్యూ నిర్వహించారు. 15ఎకరాలలో 59కోట్ల 45లక్షల వ్యయంతో ప్రభుత్వం సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం చేపట్టిందని, నిధులకు సమస్యలు లేనందున పనులలో వేగం పెంచాలని, అవసరమైన మేర అదనపు కార్మికులను ఏర్పాటు చేసి త్వరితగతిన యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 8న సిఎం కేసిఆర్ చేతుల మీదుగా సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభం ఉంటుందని, సిఎం కేసిఆర్ పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ నిర్మాణ చివరి దశ పనులు, కలెక్టర్ సుందరీకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని కలెకటర్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ రెవెన్యూ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సమీకృత కలెక్టరేట్‌లో అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటు కోసం సిపిఓ చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ అంతర్గత డెకరేషన్ సంబంధించి కలెక్టరేట్ పరిపాలనాధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్‌లో ఆడియో విజువల్ పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని సీసీటీవి కేంద్రాల ఏర్పాటు చేయాలని, ల్యాండ్ స్కేపింగ్ పనులు, గార్డెనింగ్ పనులు ఆగష్టు 31 నాటికి పూర్తి చేయాలని, దీనినే జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి హార్టికల్చర్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. సిఎం కేసిఆర్ పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్‌లో జిల్లాకు సంబంధించిన ఫోటో గ్యాలరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సంబంధిత పనులు త్వరగా జరిగేలా చూడాలని, నీటి సరఫరా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో రోడ్ల నిర్మాణం పూర్తి కావాలని శాఖల వారీగా నేమ్ బోర్డ్స్ పార్కింగ్ బోర్డ్స్ ఇతర ఏర్పాట్లు ఫర్నీచర్ ఏసీల బిగింపు లిఫ్ట్‌లో తదితర అంశాలు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులపై ప్రతి రోజు రివ్యూ నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, గుత్తేదారు, తదితరులు పాల్గొన్నారు.

## రేగా, పొదెం మధ్య.. వాగ్వాదం

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యే పొదెం వీరయ్య చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ .. తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ శాఖ అధికారులపైన, అధికార పార్టీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపైన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఒకానొక సమయంలో సహనం కోల్పోయి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు చేతిలో నుండి మైకు లాక్కొని అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేసేటప్పుడు, అభ్యర్థులను ఎంపిక చేసే సమయంలో స్థానిక ఎమ్మెల్యే అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకవడంపై బీసీ సంక్షేమ అధికారులపై ఎమ్మెల్యే వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే నిర్వహించాల్సిన సమావేశాలకు పక్క నియోజకవర్గాలు, అభ్యర్థులు వచ్చి ఇక్కడ చెక్కులు పంపిణీ చేయడమేంటని నిలదీశారు. దీనిపై వివరణ ఇవ్వడానికి ప్రయత్నించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీ నియోజకవర్గంలో మీ పెత్తనం చూపించు .. ఇక్కడ నీ అధికారం ఏమిటి .. అని ప్రశ్నించారు. మీ ముఖ్యమంత్రి వద్ద భద్రాచలం అభివృద్ధి గురించి, సమస్యల గురించి ప్రశ్నించలేని మీరా సంక్రాంతికి గంగిరెద్దుల్లా ఊపుకుంటూ వచ్చి ఉపన్యాసాలు ఇస్తారా అని అన్నారు. దీనిపై ఆగ్రహించిన పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావుకు ధీటుగా సమాధానం ఇస్తూ అభివృద్ధికి నిరోధకుడవని, సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యావని, సందర్భానుచితంగా మాట్లాడటం రానివాడివని వాగ్వివాదానికి దిగారు. ఇట్టి సమయంలో ఇరు పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు అదుపు తప్పి సమావేశం మొత్తం రసబసగా మారి యుద్ధవాతావరణం నెలకొంది. పరిస్థితి చెయ్యి జారుతుందని గమనించిన స్థానిక పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలకు సముజాయించి కార్యకర్తలను సమావేశ హాలు నుండి బయటకు పంపించారు. అనంతరం రేగా కాంతారావు మాట్లాడుతూ .. వెనుకబడిన తరగతుల వారు ఆర్థికంగా ఎదగడం కొరకు చేయూతనందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు అని అన్నారు. అంతేకాకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందిస్తుందని గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే చెందుతుందని, మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లల పంపిణీ చేసిన ఘనత సీఎం కేసిఆర్‌కే చెందుతుందని అన్నారు. అధికారం చేపట్టిన అతితక్కువ సమయంలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి వసతి, హారితహారం ద్వారా పర్యావరణ శాతాన్ని పెంచిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే చెందుతుందని అన్నారు.

## ఖమ్మంలో అధునాతన సౌకర్యాలతో.. ఆర్టీసీ ఏసీ కన్వెన్షన్ సెంటర్

ఏసీ కన్వన్షన్ సెంటర్ షాపింగ్ బ్లాక్ అందుబాటులోకి రాబోతున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. హైద్రాబాద్ రాజధానిలోని ఫంక్షన్‌హాల్‌కు ధీటుగా అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకుంటుందని ఇది ఖమ్మం పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని మంత్రి తెలియజేశారు. ఆర్టీసీ ఆవరణలో సువిశాలమైన విస్తీర్ణంలో గ్రౌండ్‌ఫ్లోర్‌ను మొదలుకుని రెండు అంతస్తుల భవనం భారీ స్థాయిలో నిర్మించనున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే ఆర్టీసీ ప్రాంగణంలో 1.7 ఎకరాల విస్తీర్ణంలో 2వేల సీట్ల సామర్థ్యంతో రూ.40కోట్ల నిధుల అంచనాలతో టీఎస్‌ఆర్టీసీ బస్టాండ్ పక్కనే నిర్మాణానికి సిద్ధం చేసినట్లు తెలియజేశారు. ఇంతటి భారీ స్థాయిలో నిర్మించబోయే ఆర్టీసీ కన్వన్షన్ సెంటర్ వివరాలు ఈ విధంగా ఉన్నాయి .. గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం 34,270 చ.అడుగులు, మొదటి అంతస్తు విస్తీర్ణం 5,630 చ.అడుగులు, రెండవ అంతస్తు విస్తీర్ణం 3,825 చ.అడుగులు, సెల్లార్ విస్తీర్ణం 55,160 చ.అడుగులు (130 కార్ల పార్కింగ్ సామర్థ్యం), గ్రౌండ్ ఫ్లోర్‌లో 15 విఐపీ కార్ పార్కింగ్‌ల సామర్థ్యంతో పాటు 2వేల సీట్ల సామర్థ్యంతో నిర్మించబడుతుంది. అదేవిదంగా వ్యాపార దృక్పథంతో గ్రౌండ్ ఫ్లోర్‌లో 5 షాపులు, మొదటి, రెండు అంతస్తుల కమర్షియల్ షాపింగ్‌లు నిర్మించనున్నారు. గతంలో అనేక సంవత్సరాలు తరబడి నిర్వహించబడిన ఆర్టీసీ బస్టాండ్ ప్రజల అవసరాలకు సరిపోకపోవడంతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రోత్సాహంతో అత్యాధునిక హంగులతో నూతన బస్టాండ్ ప్రజల అవసరాలను తీర్చేదిద్ది నిర్మించిన విషయం విధితమే. 7 ఎకరాల సువిశాలమైన ప్రదేశంలో రూ.30కోట్ల వ్యయంతో 30 ఫ్లాట్‌ఫాంలతో నిర్మించిన బస్టాండ్ ప్రయాణికులు సేవలు అందిస్తూ హైద్రాబాద్ నగరం తరువాత రాష్ట్రంలో రెండవ అతిపెద్ద బస్టాండ్‌గా ఖమ్మం పట్టణానికే తలమానికంగా నిలిచింది. ఇంతటి అత్యాధునికమైన వసతులతో శుభకార్యాల కొరకు అవసరమైన ఏసీ ఫంక్షన్‌హాల్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు నగర ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైల్వే ఉద్యోగి మృతి

మధిర,ఆగస్టు24(ప్రభాతవార్త)

మండల పరిధిలోని దెందుకూరు శివారు నిదానపురం క్రాస్‌రోడ్ ప్రాంతంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విశ్రాంత రైల్వే ఉద్యోగి కత్తియాకోబు(63) చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈయన నిదానపురం మీదుగా విజయవాడకు వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదస్థలంలో తీవ్రగాయాలపాలయ్యాడు. ఇతన్ని గుర్తించిన వాహనదారులు 108కు సమాచారం అందించడంతో హుటాహుటీన మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం విజయవాడకు తరలించారు.అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాసవిడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామానికి చెందిన



వాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు మధిర రూరల్ పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులను అడ్డగించిన రైతులు

### అండర్ పాస్‌లో ఎత్తు పెంచాలి

సత్తుపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త):

రైతులను ఇబ్బందులు పెడుతున్న గ్రీన్ ఫీల్డ్ గుత్తేదారు పచ్చటి పొలాల మధ్య నేషనల్ హైవేస్ అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) చే ఖమ్మం టూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులు సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని పలు గ్రామాల పొలాల మీదుగా వెళ్తున్న ఈ రోడ్డు నిర్మాణ పనుల వల్ల ఈ మండలాలకు చెందిన రైతులను గుత్తేదారు, సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల పరిధిలోని సదాశివునిపాలెంలోని ఆ రోడ్డు నిర్మాణ పనుల తీరును రైతులు అడ్డగించారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న గుత్తేదారు పై మండలాల్లోని రైతులను ఇటీవల చెరుల్లోని మట్టి తీసి రోడ్డుకు తోలే విషయంలో చెరువులలో పెద్ద పెద్ద గోతులు తీసి వదిలేశారని, మండలంలోని సదాశివునిపాలెం గ్రామంలో తుమ్మల చెరువు



నుండి కందుకూరు వెళ్లే పంట కాలువపై సదాశివునిపాలెం వద్ద కాలువ మట్టి పోసి నీళ్ల వెళ్లకుండా పూడ్చి రైతులను ఇబ్బందులు పెడుతున్నారని, తాజాగా బుధవారం సదాశివునిపాలెం సమీపంలో 3 అండర్ పాస్‌లలో ఒకటి 8 అడుగులు, 2వది 7.5 అడుగులు, 3వది 6.9 అడుగులు చొప్పున ఎత్తు లేకుండా ఇవి నిర్మించడం వల్ల అటువైపుగా పొలాలకు వాహనాల ద్వారా వెళ్లడానికి వీలు పడకుండా ఉండటం వల్ల ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని గురువారం సదాశివునిపాలెంలో రోడ్డు పై గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ మందపాటి రాంజేంద్ర ప్రసాద్ రెడ్డిలతో పాటు మరి కొందరు రైతులు పనులను అడ్డగించారు. అండర్‌పాస్ బ్రిడ్జిలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 14 అడుగుల నుండి 16 అడుగుల వరకు ఎత్తు పెంచి నిర్మిస్తున్నారని, ఇక్కడ తెలంగాణ రాష్ట్రంలో ఇవి ఎత్తు పెంచకుండా నిర్మించడం వల్ల రాక పోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తాము పలు సార్లు గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులకు వినతిపత్రాలు అందించినా ఫలితంలేకుండా పోయిందని ఆరోపించారు. ఈ అండర్ పాస్‌ల ఎత్తు పెంచకపోవడం పంట పొలాల్లోకి రెండు, మూడు కి. మీటర్ల దూరం తిరిగి వెళ్లి రావాల్సి వస్తుందని, రైతులు పంట పొలాల్లోకి మందులు, ఎరువులు మరియు కోతల సమయంలో నానా అవస్థలు పడాల్సి వస్తుందని, ఇప్పటికైనా అండర్ పాస్ బ్రిడ్జిల ఎత్తు పెంచాలని పంట కాలువలకు తూముల నిర్మాణాల చేపట్టి రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# దివ్యాంగులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

### దివ్యాంగులకు మంజూరు కాపీలను అందించిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త):

దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానటువంటి పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు నెలకు రూ. 4010 ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా అని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లిలోని లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో గురువారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయిలో దివ్యాంగుల లబ్ది దారులకు ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేశారు. దివ్యాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ ప్రతి నెల ఇస్తున్న రూ. 3016 ల నుండి రూ. 4016 లకు పెంచి ప్రప్రథమంగా పెంచి ఇవ్వడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఐదువేల 2 మందికి నెలకు రూ. 4016 ల



చొప్పున మంజూరు పత్రాలను అందించడం జరిగింది. దేశంలో ఎ క్కడా లేని విధంగా ఏ వర్గానికి కూడా అన్యాయం చేయకుండా సీఎం కేసీఆర్ దివ్యాంగులకు రూ 4016 పెన్షన్, ఒంటరి మహిళకు, చేనేత భీమా,గీత కార్మికులు, బీడీ కార్మికులకు పెన్షన్ అందిస్తున్న ఏకైక తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరారావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు వల్లభనేని పవణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాకు కేజి వెండి బహుకరించిన కొత్తూరు రాజా

సత్తుపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త):

సత్తుపల్లి పట్టణ శివారు, జేవీఆర్ పార్కు ఎదురుగా వేంచేసి ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా వారి దేవాలయానికి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొత్తూరు రాజేశ్వరరావు (రాజా) యూఎస్ఏలో ఉంటున్న కూతురు , అల్లుడు వల్లపోటు హర్షవర్ధన్, హారిక దంపతులు కేజీ వెండిని గురువారం దేవాలయం



కమిటీ అడపా సాయి కుమార్, మొరిశెట్టి సాంబశివరావు, దోసపాటి రాజాలకు అందజేయడంజ జరిగింది. రూ. 81 వేల విలువైన కేజీ వెండిని శ్రీ షిర్డీ సాయిబాబ ఆలయ కమిటీకి కొత్తూరు రాజాకు బహుకరించారు.

# నేరాలు-దారుణాలు

## రేషన్ బియ్యం పట్టివేత



అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త)

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎస్సై షాహినా గురువారంఉదయం స్థానిక పెట్రోల్ బంక్ సమీపంలో పట్టుకున్నారు. ఆమె తెలియజేసిన వివరాల ప్రకారం తెల్లవారు జామునసాధారణ వాహన తనిఖీలలో భాగంగా అనుమానంగా ఉన్న అశోక్ లేలాండ్ వాహనాన్ని తనిఖీ చేయగా రేషన్‌బియ్యం ఉన్నాయని, వాటి వివరాలు అడుగగా సరైన సమాదానం చెప్పక పోవటంతో వాహనాన్ని, 25 క్వింటాళ్ళరేషన్ బియ్యాన్ని సీజ్ చేసి, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయండి: తాటి



అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త)

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరు పోటీ చేసినా వారిని గెలిపించాలని, వర్గ విభేదాలకు తావివ్వద్దని పిసిసి ప్రధాన కార్యదర్శి, అశ్వారావుపేట మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు హితవు పలికారు.మండలంలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని కోరారు. గురువారం మండల కేంద్రంలోనిఅంకమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని, గ్రూపుల వల్ల పార్టీకి నష్టం ఏర్పడే ప్రమాదముందని, గ్రూపు రాజకీయాలకు అతీతంగాఅందరూ పని చేయాలని, పార్టీ టికెటు ఎవరికిచ్చినా గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో పార్టీఅధికారంలోకి రావటమే అందరి లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో చంద్రుగొండ జడ్పీటిసి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరమణ, స్థానిక నాయకులు చెరుకూరు రవి, దోసపాటి రాంబాబు, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు వీడ్కోలు సన్మానం

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త)



సాధారణ బదిలీపై మహబూబాబాద్ వెళ్లిన తహశీల్దార్ భద్రకాళికి గురు వారం తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఆర్.ఐ మధు ఆద్వర్యంలో వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఆర్.ఐ మాట్లాడుతూ 2 సంవత్సరాల 6 నెలల పాటు తహశీల్దార్‌గా విధులు నిర్వహించి మండలంలో ఎన్నో సమస్యలను పరిష్కరించారని, ఆమె నుండి రెవెన్యూ సిబ్బంది చాలానేర్చుకున్నారని అన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది ఆమెను శాలువాతో సత్కరించి, శ్రీ వేంకటేశ్వరుని చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షాహిన, ఎంపిపి లలిత, డిప్యూటీ తహశీల్దార్ రాం నరేష్,ఎంపిటిసి కృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది స్టెల్లా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పేరు మార్పు

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం అప్పాయి గూడెం గ్రామ పంచాయతీ తులసియా తండా గ్రామానికి చెందిన భుక్య హీరాని వాడుక బాషలో ఉన్న పేరును భూక్య రాధ వైఫ్ ఆఫ్ రాములు అనే పేరుగా మార్పుచేయడమైనది ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ పంచాయతీలో తెలుపగలరు.




## వినియోగదారుల కోరిక మేరకు బీఎస్ 4 మళ్లీ అందుబాటులోకి

**-తొలి వాహనం రాముల వారికి బహుకరణ**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



వినియోగదారుల ఆదరాభిమానాలు సంపాదించుకున్న హీరో గ్లామర్ వాహనాన్ని మళ్లీ అందుబాటులోకి తెచ్చినట్టు శ్రీ రామ్ హీరో షోరూం నిర్వాహకులు భరత్ తెలిపారు. ఈ మేరకు గురువారం షోరూం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో డిప్యూటీ జోనల్ మేనేజర్ లక్ష్మి షా, తెలంగాణ ఏరియా మేనేజర్ మనీష్ జైన్, తెలంగాణ హెడ్ వినీత్, టిఎస్ మేనేజర్ కరణ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. వినియోగదారుల కోరిక మేరకు పాత మోడల్ మక్కువతో అదే మోడల్ వాహనం కావాలని కోరుతున్నారని చెప్పారు. వినియోగదారుల కోరిక మేరకు పొల్యూషన్, యూఎస్బీ ఛార్జింగ్ వంటి ఆధునికరించి నేడు దేశవ్యాప్తంగా హీరో గ్లామర్ వాహనాన్ని సంస్థ తిరిగి ప్రారంభిస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా ఒకరోజు ముందుగా భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయానికి ఒక వాహనాన్ని బహుకరించినట్లు చెప్పారు. షోరూమ్ ధర రూ. 81,200గా ఉంటుందని, హీరో షోరూం నిర్వాహకులు తెలిపారు. వినియోగదారులు అందుబాటులోకి వచ్చిన అభిమాన గ్లామర్ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ముంపు బాధితులకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలి

**-సీపీఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

భద్రాచలంక్రైం,ప్రభాతవార్త:

అశోక్ నగర్ కొత్త కాలనీ కరకట్ట వద్ద ఉన్న గోదావరి ముంపు బాధితులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందివ్వడం జరిగింది. తహసిల్దార్ ఉన్నతాధికారులతో మాట్లాడి, సత్వరమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, వెంటనే అశోక్‌నగర్ కొత్త కాలనీలో ఎంపిక చేయబడిన కుటుంబలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, లేకుంటే రానున్న కాలంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్‌కుమార్, వరద ముంపు బాధితులు బొడ్డు లక్ష్మి, షబానా, కోయిల రత్నకుమారి, బోడ్డు రాధా, చింతల నరసింహారావు, పూజారి ఆదెమ్మ, బత్తిన సత్యవతి, ఎమ్మడి ప్రసాద్, విష్ణు, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



# సిఆర్‌పిఎఫ్ భూమిలో వెలసిన గుడిసెలు

**-ప్రజాపంధా పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితుల అక్రమణ**

**-అడ్డుకున్న పోలీసులు**

**-బాధితులకు పోలీసుల మధ్య వాగ్వాధం**

**-కొద్దిసేపు నెలకొన్న ఉద్రిత్తత**

చర్ల ప్రభాతవార్త:





చర్ల మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 117 పది ఎకరాల ప్రభుత్వ భూమిని సిఆర్‌పిఎఫ్ క్యాంపు నిర్మాణం కోసం ఇటీవల ప్రభుత్వం కేటాయించింది. ఆ భూమిలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంధా పార్టీ నాయకులు కొండా చరణ్, కొండా కౌశిక్ నేతృత్వంలో గోదావరి వదర బాధితులు గుడిసెలు వేసారు. ప్రజా అవసరాల దృష్ట్యా ప్రభుత్వం పోలీస్ శాఖకు కేటాయించిన భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమించడంతో ఆ గుడిసెలను తొలగించాలని పోలీసులు సూచించారు. అయిన వాళ్ల ససేమిరా అనడంతో గురువారం గుడిసెల తొలగింపుకు సిఐ అశోక్ నేతృత్వంలో ఎస్ఐలు వెంకటప్పయ్య, నర్సి రెడ్డి, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది సహకారంతో గుడారాల తొలగింపుకు ఉప్రకమించారు. దీంతో గుడారాలు వేసిన వరద బాధితులు ప్రజాపంధా పార్టీ నాయకులు అడ్డగించారు. దీంతో ఇరువురి మధ్య స్వల్ప గర్షణ వాతావరణం నెలకొంది. గడారాల అక్రమణకు పూనుకున్న వారిని పోలీసులు అడ్డగించారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాదోపవాదనలు చోటుచేసుకున్నాయి. ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిలో భూ ఆక్రమణ సరికాదని సిఐ అశోక్ పలుమార్లు చెప్పిన వినిపించుకోవడంతో అక్రమణకు ఉసిగొల్పిన ప్రజాపంధా పార్టీ నాయకులు కొండా చరణ్ మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్న క్రమంలో మహిళలు అడ్డగించారు. వరదలు వచ్చిన సమయంలో తామంతా తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని పలుమార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని పోలీసులతో వాదనలకు దిగారు. ఈ భూమిలో కాకుండా ఇంకోచోట ప్రభుత్వ భూమి అంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి పోలీస్ శాఖ తమవంతు ప్రయత్నం చేస్తుందని బాధితులకు నచ్చజెప్పారు. అయిన వారు వినకపోవడంతో అడ్డుకున్నారు. పోలీసు శాఖకు చెందిన భూమిలో గుడిసెలు తొలగించకపోతే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

## గోదావరి వరద బాధితుల న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు

**-బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్**

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలోని వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలు చర్ల మండల పరిధిలోని విజయకాలనీ, లక్ష్మికాలనీ పరిధిలో రెవెన్యూ భూభాగం కేటాయించాలని చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. ఏళ్ల తరబడి ముంపుకు గురవుతున్నా శాశ్వత నివాసాలకు భూమిని కేటాయింపు చేయకుండా తాత్సారం చేస్తున్న ప్రభుత్వాన్ని అసమర్థ చేతగాని ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. ఈ ఉద్యమం ఉదృతం అవకముందే ప్రభుత్వం వరద బాధితులకు న్యాయం చేస్తూ ఎత్తైన ప్రదేశంలోని ప్రభుత్వ భూమిని కేటాయించి జీఓ విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రంమలో బీఎస్పీ మండల అధ్యక్షుడు కూరపాటి వీర్రాజు, కొప్పుల నారాయణ, తడికల రవికిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ప్రమాదంలో మహిళ మృతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



మండల పరిధిలోని నర్సపురం గ్రామానికి చెందిన మండలోజు జాన్సీ రాణి(57) అనే మహిళా గురువారం జరిగిన ఆటో ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు జాన్సీ రాణి పూజ సామన్లు కొనుగోలు నిమిత్తం నర్సపురంలో ఆటో వెక్కి భద్రాచలం వెళ్తుండగా నర్సపురం గ్రామ శివారులోని ఆటోకి ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీ కొట్టింది. దీంతో ఆటోను అదుపు చేయబోయిన సమయంలో ఆటో పాల్టి కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న జాన్సీ రాణికి తలకు తీవ్ర గాయాలు అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఆటోలో ఉన్న మరికొందరికి గాయాల య్యాయి. ఆజాగ్రత్తగా మోటార్ సైకిల్‌ను నడిపిన సీతారాంపురం గ్రామానికి చెందిన దారం మధుసూదన రెడ్డితో పాటు మోటార్ సైకిల్ వెనక కూర్చున్న మరో వ్యక్తికి కూడా తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఆటో ప్రమాదంలో మృతి చెందిన మృతిరాలు సోదరుడు వెంకన్న చారి ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్ఐ కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కేసీఆర్ అవకాశవాదాన్ని ప్రజలు తిరస్కరించాలి

**-బిఆర్ఎస్ పార్టీని ఓడించి తీరుతాం**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పచ్చి అవకాశవాదాన్ని ప్రజలు తిరస్కరించాలని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించి తీరుతామని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. దుమ్ముగూడెం మండలం చెరుపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామ జనరల్ బాడీ సమావేశం బోయిన ధర్మరాజు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని, మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మిత్ర ధర్మాన్ని మరిచారని, వచ్చే ఎన్నికల్లో సీపీఎం పార్టీ శ్రేణులు, ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఓడిస్తారని ఆయన హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపిస్తామని, కుటుంబ పాలన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవసరం లేదని ఆయన అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో ఎవరితో పోత్తు ఉన్న లేకున్న సీపీఎం పార్టీ అభ్యర్థిని నిలబెట్టి పోటీ చేసి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ కోకన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యుడు బి.రమేష్, స్థానిక సర్పంచ్ జి.వెంకటేశ్వర్లు, నాయకులు సరియం ప్రసాద్, కే.రామారావు, రేసు చిన్న వీరస్వామి, కుంజా లక్ష్మి, మరకం రాజమ్మ, సున్నం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# రాష్ట్రంలో మానవీయత పాలన సాగిస్తున్న కెసిఆర్

### -దివ్యాంగుల ఫించన్ ప్రొసీడింగ్‌ల పంపిణీలో 'లింగాల'

మధిర,ఆగస్టు24(ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సిఎం కెసిఆర్ నాయకత్వంలో అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీటవేయడం జరుగుతున్నదని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. గురువారం మధిర పట్టణంలోని రైతువేధిక ప్రాంగణంలో ప్రభుత్వం ఇటీవల పెంపుదల చేసిన దివ్యాంగుల ఫించన్ రూ.4016ల ప్రొసీడింగ్‌ల ను ఆయన పంపిణీ చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏరాష్ట్రంలో అందించని రీతిలో మానవీయకోణాన్ని క్రోఢీకరించి ఆసరా ఫించన్లను లబ్దిదారులకు పూర్తిస్థాయిలో సద్వినియోగం అయ్యేలా పెంచడం ద్వారా సిఎం ఆత్మబంధువుగా నిలిచారన్నారు.జిల్లాలో ప్రతినెల రూ.11.51కోట్లను పింఛన్ల కింద అందచేయడం జరుగుతున్నదన్నారు. అర్హులైన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత చేరువచేసి సదరం క్యాంపులను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రవిత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్



కొండబాలకోటేశ్వరరావు, మున్సి పల్‌ఛైర్‌పర్సన్ మొండితోకలత, ఎఎంసిఛైర్మన్ బంధంశ్రీనివాసరావు, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఎంపిడివో షేక్‌సిలార్‌సాహేబ్, కమీషనర్ రమాదేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో జిల్లాలో తెదేపా పోటీ

### -రాష్ట అధ్యక్షునితో చర్చించిన 'డా.వాసిరెడ్డి'



మధిర,ఆగస్టు24(ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నిర్మాణాత్మక పాత్ర పోషించనున్నదని ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డా.వాసిరెడ్డిరామనాథం తెలిపారు. ఆయన గురువారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్‌ట్రస్ట్‌భవన్‌లో ఉమ్మడి జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసానిజ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌తో చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులను బలోపేతం చేసే చర్యల్లో బాగంగా కార్యచరణను రూపొందించి అమలుచేయడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయపరిణామాల నేపధ్యంలో ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ క్రియాశీలక, నిర్మాణాత్మక పాత్రను పోషించనున్నదన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో తమపార్టీకి బలమైన క్యాడర్ ఉన్నదని, తద్వారా గతంలో తాము గెలుచుకున్న నియోజకవర్గాలతో పాటు మిగిలిన నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్ధులను నిలిపేందుకు యోచిస్తున్నట్లు రామనాధం తెలిపారు. ఆయన వెంట పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు, బోనకల్ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ తదితరులున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలపై జరుగుతున్న ప్రచారం అసత్యం

### -'పొంగులేటి' అనుచరులతో కలిసి డా.రాంబాబు వెల్లడి

మధిర,ఆగస్టు24(ప్రభాతవార్త



మధిర నియోజకవర్గంలో మాజీ ఎంపి, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఎన్నికలకమిటి కో-కన్వీనర్ పొంగులేటిశ్రీనివాసరెడ్డి అనుచరులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లుగా జరుగుతున్న ప్రచారాన్ని జిల్లా కాంగ్రెస్‌నాయకుడు డా.కోటరాంబాబు తీవ్రంగా ఖండించారు.గురువారం ఆయన పలువురు నాయకులతో కలిసి స్థానిక పొంగులేటిశ్రీనివాసరెడ్డి క్యాంపుకార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గత కొద్దిరోజులుగా జిల్లాలో జరుగుతున్న రాజకీయపరిణామాల నేపధ్యంలో పొంగులేటి వర్గానికి చెందిన నాయకులపై బురదచల్లేవిధంగా కొంతమంది బిఆర్ఎస్ నాయకులు సోషల్‌మీడియా వేదికగా అసత్యప్రచారాలను చేస్తున్నారన్నారు. తాము పొంగులేటితోనే ఉంటామని, మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం కృషిచేస్తామని వెల్లడించారు. ఈసమావేశంలో దేవిశెట్టిరంగారావు, కటికలసీతారామిరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, బండివెంకటేశ్వర్లు, కాశీకోటేశ్వరరావు, నంద్రు విజయారావు, బహాటంశ్రీనివాసరాజు, కపిలవాయిసత్యనారాయణరాజు ఉన్నారు.

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన 'లింగాల'

### -పట్టణంలో పలువురు ప్రముఖులతో భేటి



మధిర,ఆగస్టు24(ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో మధిర నియోజకవర్గ పరిధిలో అధికారబిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధిగా ఉన్న జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ తన ప్రచారాన్ని గురువారం ప్రారంభించారు. సాధారణ రోజువారి ప్రక్రియలో బాగంగా ఆయన టివిఎం స్కూల్ వాకింగ్‌క్లబ్ సభ్యునిగా ఆయనను ఘనంగా సన్మానించి సభ్యులు అభినందనలు తెలిపారు. అ అనంతరం ఆయన పట్టణంలోని తెదేపా సీనియర్ నాయకులు గంజినారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు పారుపల్లివెంకటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త వల్లకొండచంద్రశేఖర్‌రావు, వల్లకొండ సత్యనారాయణమూర్తి, వేములతిరుపతిరావు, చలువాదిశ్రీనివాసరావు తదితరులను కలిసారు. తొలి అడుగుగా ప్రచారంలో బాగంగా మర్యాదపూర్వకంగా ఈకలయికలు జరిగినట్లు ఆయన తెలిపారు.

## షిర్డీ ఆలయంలో ఎమ్మెల్యే సండ్ర మహా అన్నదానం

### ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:

గులాబీ దళపతి ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి జాబితాలో సత్తుపల్లి నియోజకవర్గం నుండి కారు గుర్తుపై బీఆర్ఎస్‌పార్టీ తరుపున

పోటీ చేసేందుకు తొలి జాబితాలో ఎమ్మెల్యే సండ్రకు సీటు కేటాయించడంతో పట్టణ శివారులోని జేవీఆర్ కళాశాల ఎదురుగా వేంచేసి యున్న శీ షిర్డీ సాయి ఆలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం ప్రత్యేక పూజలు చేసి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గతంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందగా, ఈ ఏడాది చివరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో నాల్గవ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు ముఖ్యమంత్రి కేసీఆర్ కారు గుర్తుపై పోటీ చేయడానికి అవకాశం కల్పించినందుకు కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వె ంకట వీరయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి బాబా ఆశీస్సులు పొందారు. ఎమ్మెల్యే సండ్ర వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కె. ఉమా మహేశ్వరావు, మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ ఛైర్మన్ వనమా వాసు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ యూత్ మండల అద్యక్షులు వల్లభనేని పవణ్ తదితరులు హాజరు కాగా, వీరికి బాబా ఆలయ కమిటీ గుడిమెట్ల గాంధీ, మొరిశెట్టి సాంబ శివరావు, అడపా సాయి, దోసపాటి రాజా, రాము, కంభంపాటి నాగేశ్వరరావులు, బీఆర్ఎస్ నాయకులు వీరపనేని బాబిలకు స్వాగతం పలికారు.






## మానవత్వం చాటుకున్న కిలారు



ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 24

మండల పరిధిలోని లక్ష్మిపురం ఇటీవల మృతి చెందిన శేషయ్య అనే వ్యక్తి కుటుంబానికి సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందిని విక్రమార్క శేషయ్య కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అదే గ్రామానికి చెందిన కిలారు చిన్న వెంకటేశ్వర్లు 50 కేజీల బియ్యం అందజేశారు. తాను ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నానని, ఇంకా చేస్తానని ఆయన తెలిపారు. గ్రామంలోని అందరూ ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి రామరావు, ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్‌కుమార్, చిట్టూరి నంద, ఎంగల గౌతమ్, మురళీ, శాంతయ్య, కిరణ్, రమేష్, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యకర్తను పరామర్శించిన పోటు



ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 24

మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన సిపిఐ కార్యకర్త వంగాల బిక్షాలును సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గురువారం పరామర్శించారు. ఇటీవల అదే గ్రామానికి కొందరు భిక్షాలుపై దాడి చేయడంతో తీవ్ర గాయాలై కాలు విరిగింది. ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతన్ని పరామర్శించి, కార్యకర్తల కుటుంబాలకు అండగా ంటామన్నారు. కార్యకర్తలపై దాడులు చేస్తే సహించబోమని హెచ్చరించారు. పరామర్శించిన వారిలో ఖమ్మం నగర కార్యదర్శి జానిమియా, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల సహాయ కార్యదర్శి అకెన పవన్, మోటమర్రి శాఖ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు ఉన్నారు.




## పేదలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి

### కరకగూడెం ఎస్ఐ రాజారాం

కరకగూడెం,ప్రభాతవార్త:



సమాజంలోని నిరుపేదలకు సేవ చేయడం ప్రతీ వ్యక్తి అలవర్చుకోవాలని కరకగూడెం ఎస్ఐ రాజారాం పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని నర్సంపేట,తాటిగూడెం గ్రామాలకు చెందిన వరద భాధితులకు ప్రాణిక్ హీలింగ్ సంస్థ సికింద్రాబాద్ వారి ఆద్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు కరకగూడెం గ్రామీణ వైద్యుడు షేక్ సోందుపాషా సమక్షంలో స్థానిక ఎస్ఐ రాజారాం చేతుల మీదుగా సుమారు 50 కుటుంబాలకు 25 కేజీల చొప్పున 12.50 క్వింటాల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు సోందుపాషా మాట్లాడుతూ నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడమే ప్రాణిక్ హీలింగ్ సంస్థ లక్ష్మన్నారు.వరదలతో సర్వం కోల్పోయిన వారిని గుర్తించి బియ్యం పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జాబిలిని తాకి మురిసిన భారత్

### -జయహో భారత్ నినాదాలతో విజయోత్సవ ర్యాలీ

మణుగూరు రూరల్,ఆగస్టు 24 ప్రభాతవార్త:

జాబిల్లి దక్షిణ ధ్రువంపై భారత్ కాలుమోపడంతో ప్రజల్లో జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసింది. ప్రపంచ స్థాయిలో దేశ ప్రతిష్టను అగ్రభాగాన నిలిపి అంతరిక్ష చరిత్రలో సరికొత్త రికార్డును నెల కొల్పిన శాస్త్రవేత్తలకు జయహో అంటూ మణుగూరు మండల కేంద్రంలోని ప్రజలు,విద్యార్థినీ విద్యార్థులు,చాంబర్ఆఫ్ కామర్స్,లయన్స్ క్లబ్,పలు రాజకీయ పార్టీల నాయకులు సిఐ.బాలాజీ వర ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలు చేతబట్టి జేజేలు పలికారు. మణుగూరు సురక్షా బస్టాండ్ నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు జయహో భారత్..సాహో ఇస్రో అంటూ ర్యాలీ నిర్వహించారు. చంద్రునిపై ప్రయోగాలు చేసిన దేశాలలో అమెరికా,రష్యా,చైనా దేశాలకు దీటుగా భారతదేశం చంద్రునిపై అడుగుపెట్టి అగ్ర రాజ్యాల సరసన నిలిచిందన్నారు. చంద్రయాన్ 3 విజయవంతంగా ప్రయోగించినందుకు శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీలో సిఐ.బాలాజీ వరప్రసాద్,దొసపాటి నాగేశ్వరరావు,పూజారి చందు,మౌనికా రెడ్డి,లక్ష్మీనారాయణ, వాసు,లయన్ పూర్ణచంద్రర్‌రావు,బిజేపి నాయకులు,లింగంపల్లి రమేష్,చిర్రా సరస్వతి,గాండ్ల సురేష్,సిద్ధార్థ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎల్‌బి నగర్ ఘటనపై పోలీసులపై చర్య తీసుకోవాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



ఎల్‌బి నగర్‌లో ఒక మహిళపై పోలీసులు చేసిన చర్యలపై ఉన్నతాధికారులు విచారణ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో గురువారం పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దామోదర్ రావు మాట్లాడుతూ.. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసు శాఖ కొంతమంది చర్యల వలన ప్రజల్లో నమ్మకం పోగొట్టుకుంటున్నారని, మహిళాపై థార్డ్ డిగ్రీ ఉపయోగించిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, దేవరపల్లి సర్పంచ్ సమ్మయ్య, సాగి రామచంద్రరాజు, కే.బాబురావు, తెల్లం హరికృష్ణ, కామరాజు, స్వర్ణలత, సత్యవతి, ఆకుల రామకృష్ణ, మిత్ర తదతరులు పాల్గొన్నారు.

## తాళ్ళూరిని కలిసిన తాతా మధు

లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమ నాయకుడు తాళ్లూరి వెంకటేశ్వరరావు నివాసానికి విచ్చేసిన శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్వయంగా ముఖ్యమంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, నా ఉద్యమ సహచరుడు, వివాద రహితుడు తాళ్లూరి వెంకటేశ్వరావుని మీరు వ్యక్తిగతంగా కలిసి నా దగ్గరకి తీసుకురావాల్సిందిగా తెలియజేయగా గురువారం వారి నివాసానికి రావడం జరిగిందాని చెప్పారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి వామపక్ష భావజాలంతో విలువలతో కూడిన రాజకీయాలు చేసిన వ్యక్తి తాళ్లూరు వెంకటేశ్వరరావు అని, నందమూరి తారకరామారావు పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేశారని, అనంతరం తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలకపాత్ర పోషించారని, విలువలతో కూడిన రాజకీయాలు చేసిన తాళ్లూరి వెంకటేశ్వరావు రానున్న రోజుల్లో క్రియాశీలకంగా ఉండాలని, మా అందరికీ మార్గదర్శకంగా ఉండాలని అభిలసిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో తాళ్ళూరు వెంకటేశ్వరరావు భేటి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ చంద్, వార్డు సభ్యులు వొట్టికొండ సాంబశివరావు, తెలంగాణ ఉద్యమకారులు, న్యాయవాదులు కాటం రాజు, రవి, విజయకుమార్, బత్తుల సురేష్, నేరెళ్ళ రమేష్, దీటి శ్రీనివాస్, ఈసుబ్, మల్లెల రవిచంద్ర, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయంపట్ల సంబరాలు

జనగామ కల్చరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త :

చిరస్థాయిగా గుర్తుండిపోయే విజయం అందుకున్న చంద్రయాన్-3 ప్రయణాన్ని ఆద్యంతం జనగామ పట్టణంలోని ఆర్యభట్ట పాఠశాల ప్రాంగణంలో ఎల్ఈడీ స్క్రీన్‌పై విద్యార్థులు వీక్షించి విజయోత్సవంలో మునిగితేలారు. ఈఘనతను పాఠశాలల్లో విద్యార్థులు వీక్షించేలా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకుంది. ఈసందర్భంగా పాఠశాలలో స్మార్ట్ టీవీ స్క్రీన్‌పై ప్రసారం చేసి చూపించగా, ఆద్యంతం వీక్షించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు చంద్రునిపై ల్యాండర్ మాడ్యూల్ దిగిన వీడియోని చూసి చప్పట్లతో భారత్‌మాతాకీ జై అని నినాదాలు చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సృజన్‌చంద్ర మాట్లాడుతూ ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తుందని, చంద్రయాన్-3 విజయవంతం కావడం చరిత్రలో భారతదేశం పేరును సువర్ణ అక్షరాలతో లిఖించదగిన విషయం అన్నారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో సిటి మరియు ఎంఆర్ఐ బ్లాక్

### -బిల్డింగ్ నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించిన సంస్థ డైరెక్టర్

కొత్తగూడెం ప్రభాతవార్త:



ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు సిటి మరియు ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు చేయుటకు నూతనముగా నిర్మించే భవన నిర్మాణం కొరకు గురువారం సింగరేణి సంస్థ డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ గారు భూమి పూజను నిర్వహించి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ ఎన్ బలరామ్, ఐఆర్ఎస్ గారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమ విషయంలో ముందు వరుసలో ఉంటుందని కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు మన సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునీకరిస్తున్నామని అందులో భాగంగా ఇరోజు ఇక్కడ సిటి మరియు ఎంఆర్ఐ స్కాన్‌ను ఏర్పాటు చేయటం ద్వారా రోగులకు బయట ఆసుపత్రులకు పంపించకుండా మనదగ్గరనే రోగ నిర్ధారణ చేసి మెరుగైన వైద్యం అందించవచ్చు అని తెలిపారు. అదే విధంగా ఎల్లప్పుడు వైద్యులు అందుబాటులో ఉండేలా చూసేందుకు వీలుగా డాక్టర్లను నియమించుకున్నార అని మన ఆసుపత్రులలోనే కీళ్ల మార్పిడి ఆపరేషన్లు కుడా విజయవంతంగా నిర్వహించుకున్నామని తెలిపారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా మన ఆసుపత్రులలో కూడా రూ.5కోట్లు వ్యయంతో అత్యాధునిక మెడికల్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సింగరేణిలో మైనింగ్ తరువాత అత్యధిక సిబ్బంది మెడికల్ విభాగంలోనే ఉన్నారని, ఈ మానవ వనరుల సామర్థ్యాన్ని సమర్ధవంతంగా ఉపయోగిస్తూ ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని అన్నారు. పేషేంట్ల తాకిడి ఎక్కువగా ఉండే మెయిన్ హాస్పిటల్, రామకృష్ణపూర్ మరియు రామగుండం ఆసుపత్రులలో మెరుగైన మౌళిక మరియు వసతి సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ శ్రీ ఎన్. బలరామ్ గారితో పాటు, సిఎంఓ డా,బి,వి,రావు, జియం సూర్యనారయణ, జి.ఎం సెక్యూరిటీ బి.ఆర్.దీక్షితులు, ఏసిఎంఓ పి.సుజాత, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయంపట్ల భారీ జాతీయ జెండాతో సంబరాలు

జనగామ టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త :




భారతదేశంలో ఉన్న కోట్లమంది ప్రజానీకం గర్వించే చంద్రయాన్ -3 విజయం సాధించిన సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో గురువారం భారీ జాతీయ జెండాతో ఐఎస్ఆర్వో చంద్రాయన్-3 విజయవంతం అయినందుకు సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలు ఎర్త్ ఫౌండేషన్, మేముసైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా 50మీటర్ల జాతీయ జెండా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి హాజరై ప్రారంభించారు. జనగామ ప్రెస్టన్ గ్రౌండ్ నుంచి గాంధీ విగ్రహం వరకు జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించి ఐఎస్ఆర్వో చంద్రయాన్-3కి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తిక్, మేముసైతం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు తుంగ కౌశిక్, టీజీవీపీ పట్టణ అధ్యక్షుడు వెంపటి అజయ్, గిరిజన విద్యార్థి నాయకులు అనిల్‌చౌహాన్, ప్రపంచ రికార్డు గ్రహీత రుద్ర, వైష్ణవి పాఠశాల ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే అందంగా శిలాఫలకాలు తీర్చిదిద్దడం కాదు

**-బిల్లులు ఇవ్వనిదానికి**

**శంకుస్థాపనలు ఎందుకు..?**



*కొత్తగూడెం(ప్రభాతవార్త):* అభివృద్ధి అంటే అందంగా శిలాఫలకాలను తీర్చిదిద్ది ప్రారంబోత్సవాలు చేయడం కాదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం నుంచి జరిగే అభివృద్ధి పనుల శంకుస్థాపనలన్నీ ఎన్నికల స్టంట్లేనని, ప్రజలను మభ్య పెట్టేందుకు వేస్తున్న నాటకాలనీ విమర్శించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు శంకుస్థాపనలు చేసిన పనులు ఎన్ని...? పూర్తి అయినవి ఎన్ని..? అనే విషయంపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని సవాలు విసిరారు. గత ఎంతో కాలంగా పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తు అయితే పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఏళ్ల తరబడి బిల్లులు ఆపేసారని ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పనులు చేయించుకోవడం బిల్లులను నిలిపివేయడం బీఆర్ఎస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ఇప్పటి వరకు ఎంతమంది కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాల్వంచ బస్టాండ్‌లో మరమ్మతుల కోసం జనవరి 5వ తేదీన రూ.41లక్షలు పనులకు మంత్రి పువ్వాడ చేతుల మీదుగా శంకుస్థాపన చేసి 8నెలలు గడిచిన నేటికి పనులు ప్రారంభిం చలేదని, అభివృద్ధి పనులు అంటే అందమైన శిలాఫలకాలను తీర్చిదిద్దడం కాదని సూచించారు. ఈ విషయాన్ని ఇకనైనా గర్తించాలని, లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో గర్వభంగం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, జిల్లా సంయుక్త కార్యదర్శి చెనిగారపు నిరంజన్ కుమార్, అల్లంకోండ శరత్, సందేల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# రెండో ఏఎన్ఎంల క్రమబద్ధీకరణ అంశాన్ని ప్రస్తావించండి

**-సేవలకు గుర్తింపుగా క్రమబద్ధీకరించాలి**

**-ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్**



*కొత్తగూడెం మున్సిపాలిటీ (ప్రభాతవార్త):* రెండో ఏఎన్ఎంల క్రమబద్ధీకరణ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఏఐటీయుసి నేతలు కోరారు. ఈ మేరకు జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో మంత్రిని కలిసిన నేతల బృందం వినతిపత్రాన్ని అందించి తమ డిమాండ్లు, సమస్యలను వివరించారు. అనంతరం 16 సంవత్సరాలుగా సేవలందిస్తున్న రెండో ఏఎన్ఎంలకు అన్యాయం చేస్తూ ఏఎన్ఎం ఉద్యోగ ప్రకటన ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి వి.మల్లికార్జున్, ఏఐటీయుసీ అనుబంధ రెండో ఏఎన్ఎం యూనియన్ జిల్లా నాయకులు ఎండి.సజ్జుబేగం, బానోతు ప్రియాంక, కౌసల్య, అరుణ, రాములమ్మ, పార్వతి, పుష్ప, బాల నాగమ్మ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# దయన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌నాయకులు

*పాలకుర్తి, ఆగస్టు 24 (ప్రభాతవార్త :*



మండలంలోని తిరుమలగిరి గ్రామానికిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగపురం ప్రభాకర్, ఈర్ల రవి, గాదరి వేణు, గొల్లపరుశరాములు, మట్టరవి, బక్క నర్సయ్య, బక్క మహేందర్ తదితరులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం, నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు తాము ఆకర్షితులమై అభివృద్ధిలో భాగస్వాములం కావడానికి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. మన ప్రాంతంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు చేస్తున్న అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో దయన్న అధిక మెజార్టీతో గెలిపించేందుకు తనవంతు బాధ్యతగా పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలియచేశారు. పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని మంత్రి దయాకర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడికి బీజేపీ నాయకుల యత్నం

*పాలకుర్తి, ఆగస్టు 24 (ప్రభాతవార్త :*



పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని, దరఖాస్తు చేసిన ప్రతీ కుటుంబానికి గృహలక్ష్మీ పథకాన్ని మంజూరు చేయాలనే డిమాండ్‌తో బీజేపీ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. బీజేపీ నాయకులు క్యాంపు కార్యాలయంలోకి చొచ్చుకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, దొంగరి మహేందర్, నాయకులు ర్యాన్సీ, నరేందర్, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, సురేష్, రవి, నవీన్, ఉపేందర్, గణేష్, శ్రీనునాయక్, సుమన్, దినేష్, సందీప్, అశోక్, సందీప్‌రెడ్డి, సంతోష్, యాకయ్య, నర్సింహ్మాచారి, సత్తెన్న పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు

*కొడకండ్ల, ఆగస్టు 24 (ప్రభాతవార్త :*



మండలంలోని జీబీ తండా గ్రామంలో తీజ్ పండగ ఉత్సవాల్లో గురువారం మంత్రి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ట్రస్టు చైర్ పర్సన్ ఉషాదయా కర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సాంస్కృతిక వైభవానికి ప్రతీక తీజ్ పండుగ అని, గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండుగ అన్నారు. తీజ్ పండగ సందర్భంగా గోధుమబుట్టలు నెత్తిన పెట్టుకుని గిరిజనులతో నృత్యం చేసిన ఉషమ్మ ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజుల, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, మండల యూత్ అధ్యక్షులు దేశగాని సతీష్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు దయన్న అభిమానులు పాల్గొన్నారు.

# యువతీ యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలి

*బచ్చన్నపేట, ఆగస్టు 24 (ప్రభాతవార్త :*



ఓటులేని ప్రతీ యువతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలని బచ్చన్నపేట మండల తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. గురువారం తహసీల్దార్ విలేకరులతో మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 26, 27 తేదీలలో ప్రతీ పోలింగ్ కేంద్రంలో మొదటి స్పెషల్ క్యాంపెనింగ్ వచ్చేనెల సెప్టెంబరు 2 శని, ఆదివారం రెండవ స్పెషల్ క్యాంపెనింగ్ జరుగుతాయని అన్నారు. ఇందుకు గాను ప్రతీ బూత్‌స్థాయి అధికారి వారి వారి పోలింగ్ కేంద్రాలలో ఉదయం9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని, ఈ స్పెషల్ క్యాంపెన్‌లో ఓటరు నమోదు కొరకు ఫారం-6, తొలగింపులకు ఫారం-7 సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. బచ్చన్నపేట మండలంలోగల కొత్త ఓటరు నమోదులు తొలగింపులు, సవరణల నిమిత్తం మీ గ్రామాలలో గల పోలింగ్ కేంద్రంలో బూత్‌స్థాయి అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# పోలవరంలో న్యూడెమోక్రసీ పార్టీని వీడి 12 కుటుంబాలు గులాబీ గూటికి

*ఇల్లందు రూరల్ (ప్రభాతవార్త):* ఇల్లందు మండలంలోని పోలవరం గ్రామంలో న్యూడెమోక్రసీ పార్టీ నుండి 12 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబీ గూటికీ చేరడం జరిగింది. చాలాకాలం నుండి తమ గ్రామాలు అభివృద్ధికి నోచుకోనటువంటి సందర్భాల్లో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పల్లెలు శోభాయ వనంగా విరజిల్లుతున్నాయన్నారు. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో ప్రతి పల్లెకు ప్రతి గ్రామానికి సంక్షేమ పథకాలు చేర్చడంలో ఎమ్మెల్యే కృషి ఎంతో ఉందని తెలుసుకొని ఈ పార్టీలో చేరడం జరిగిందని గ్రామ కమిటీ అధ్యక్షులు లస్కర్ మల్సూర్ తెలియజేశారు. గులాబీ కండువను నేరుగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ నాయకులకు కండువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శీలం రమేష్, రేణుక ప్రమోద్, ఘాజీ కవిత రామాచారి, రాములు, శ్రీరామచారి, రవి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి .. భద్రాద్రి అభివృద్ధిని ఆకాంక్షించండి

**-భద్రాద్రి రక్షణ కవచం అయిన కరకట్ట నిర్మించి తీరుతాం**

**-జిల్లాలో 5 స్థానాలలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం .. రేగా**

**-అభివృద్ధి వ్యతిరేకులు కాంగ్రెస్ నాయకులు**

**-అపోహలతో ఆటంకాలు సృష్టించడమే స్థానిక ఎమ్మెల్యే ధ్యేయం .. ఎమ్మెల్సీ మధు**



భద్రాచలం ప్రభాతవార్త:
భద్రాచలం పట్టణంలోని హరిత టూరిజంలో హోటల్ నందు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు, భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకటరావులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి దిక్కుతోచక అవాకులు, చెవాకులు పేలుతున్నారన్నారు. 2200 కోట్లతో కరకట్ట నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు చేశారు. కానీ నిపుణుల కమిటీ అభ్యంతరాలు వ్యక్తం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కరకట్టలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో తమ అభ్యర్థి తెల్లం వెంకట్రావును గెలిపిస్తే భద్రాచలం నియోజకవర్గస్థాయిలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వాల కంటే గొప్పగా తాము అభివృద్ధి చేస్తున్నామని, ఇంటింటికి త్రాగు నీటిని అందిస్తున్నాము. ఇప్పటివరకు నీవు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి అని స్థానిక ఎమ్మెల్యేని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా భద్రాద్రి జిల్లాలో 5 స్థానాలు గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్‌కి కడుపు మంటగా ఉందన్నారు. అధికార కార్యక్రమంలో కూడా రాజకీయాలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. కావాలని ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. అధికారులు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేశారని, ఏదైనా పొరపాట్లు జరిగితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారిక కార్యక్రమలో ప్రోటోకాలన పాటించకపోతే ఎలా అని, ఇది చాలా బాధాకరం అని ఎమ్మెల్యేని ఉద్దేశించి మాట్లాడారు. యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని అభివృద్ధి చేస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెల్లం వెంకట్‌రావుని గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రభుత్వ సహకారం తీసుకోకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా కాలయాపన చేశారని ఆయన అన్నారు.

# సంక్రాంతికి ముందే భద్రాద్రిలో గంగిరెద్దుల్లా హడావుడి చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

**-నాడు తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచిన భద్రాద్రిని మోసం చేసిన సీఎం**

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**



భద్రాచలం ప్రభాతవార్త:
భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే భద్రాచల ప్రాంతం చుట్టూ తిరుగుతూ, ముసలి కన్నీళ్లు కారుస్తూ ప్రజల దగ్గర నటిస్తున్నారని, 9 ఏండ్ల పాటు భద్రాచలాన్ని అభివృద్ధికి నోచుకోకుండా, జీవత్స వంలాగా తయారవ్వటానికి కారణమే బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, భద్రాచల ప్రాంతానికి చెత్త పోసుకో తనకి కూడా స్థలం లేని పరిస్థితి, ఐదు పంచాయతీలు తిరిగి భద్రాచలంలో కలిపే విధంగా ప్రయత్నం చేయాలని, ఎన్నో మార్లు కేసీఆర్‌కి చెప్పిన చెవిటోడు చెవిలో శంఖం ఊదినట్టుగానే పరిస్థితి తయారైందన్నారు. భద్రాచలం ప్రాంతం, ప్రజానికం మీద చిత్తశుద్ధిలేని కొంతమంది ప్రజాప్రతినిధులు, భద్రాచలానికి ఏదో చేసినట్టుగా గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ మంత్రులను, ప్రజాప్రతినిధులను నేను ఒక్కటే అడగదలచుకున్న తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదేళ్లలో పూర్తిగా అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతం ఒక్క భద్రాచలం, భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అంటూ తెలంగాణ ఉద్యమంలో మార్మోగిన భద్రాచలాన్ని ఇలా విస్మరించిన కేసీఆర్‌ని నిలదీసే ధైర్యం మీకుందా అన్నారు. ఇంకా ఎన్నికలకు నాలుగు నెలల కాలం ఉందని, బిఆర్ఎస్ పార్టీ మంత్రులకు, ప్రజాప్రతినిధులకు నిజంగా దమ్ముంటే ఈ నాలుగు నెలల్లో భద్రాచలం ప్రాంతానికి ఇచ్చిన 100 కోట్లు, 1000 కోట్ల హామీలు పనులు పూర్తిచేసి మీరు ప్రజలను ఓటు అడగాలని, అప్పుడే ఈ ప్రాంత ప్రజలకు మీ మీద నమ్మకం కలుగుతుంది. లేదంటే మీ నాయకుడు ఎప్పుడు చెప్పే మాట ముక్కు నేలకు రాసి, ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. విజ్ఞత లేని వ్యక్తి రేగా కాంతారావు అని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఓట్లతో గెలిచి, వారి నమ్మకాన్ని వమ్ము చేసి, కాంగ్రెస్ కార్యకర్తలు ఇచ్చిన ఎమ్మెల్యే పదవితోనే ఈరోజు తెలంగాణ ప్రభుత్వంలో విఫ్‌గా కొనసాగుతున్న మోసగాడు రేగా కాంతారావు అన్నారు. పినపాక ప్రజానాన్ని నమ్మించి నట్టేట ముంచిన రేగా కాంతారావు ఈ రోజు బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా భద్రాచలం కొచ్చి ఈ ప్రాంతాన్ని అలా చేస్తాం ఇలా చేస్తామని మాయమాటలు చెబుతూ గంగిరెద్దుల ఈ ప్రాంతంలో తిరుగుతున్నాడన్నారు. ఈ గంగిరెద్దులను భద్రాచలం ప్రాంతం నుంచే కాదు యావత్ తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రజలు ఊరికిచ్చి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగసతీష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, సరెళ్ళ వెంకటేష్, ఎడారి ప్రదీప్, రాసామాల రాము, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతల రాజేశ్వరి, పందాల సరిత, మద్దేటి జయ, పుట్ట జానకీరాణి, రూప, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర ఎంతో ఉంది

**-ఎస్ బలరామ్ డైరెక్టర్**

**-నిజ నిర్ధారణ చేసుకొని వార్తలు రాయడం అవసరం-రవీంద్రనాథ్, డీఆర్ఓ**

**-కొత్తగూడెంలో పాత్రికేయుల కోసం పిఐబి ఆధ్వర్యంలో వార్త లాప్-వర్క్‌షాప్ నిర్వహణ**

కొత్తగూడెం ప్రభాతవార్త:
భారత ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, అలాగే పట్టణ, గ్రామీణ పాత్రికేయుల్లో వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేందుకు వీలుగా విషయ నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్‌లను నిర్వహిస్తూ పలు అంశాల పైన అవగాహన కలిగిస్తున్న ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వారికి ప్రత్యేక అభినందనలు తెలుపతూ గురువారం ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో జరిగిన వార్తలాప్-ఒకరోజు వర్క్ షాప్‌కి ముఖ్య అతిథిగా ఎన్ బలరామ్ ఐ ఆర్ ఎస్, సింగరేణి కాలరీస్ డైరెక్టర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వారు సింగరేణి ప్రాంత విలేకరులు కోసం ప్రత్యేక ఆసక్తితో ఈ సమావేశాన్ని నిర్వహిస్తామని తెలపగానే మా వంతుగా మేము సహకారాన్ని అందించామని, అలాగే తాము ఎంతో పని ఒత్తిడితో బిజీగా ఉన్నప్పటికి ఇటువంటి సమావేశాల్లో పాల్గొంటున్న పాత్రికేయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సింగరేణి అభివృద్ధిలో పాత్రికేయ మిత్రుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రవీంద్రనాథ్ డీఆర్ఓ, భద్రాద్రి కొత్తగూడెం, గౌరవ అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వాలకు, అధికారులకు, మీడియా కు మధ్య వారధిలా పని చేస్తున్న మీడియా గురించి ఎంత చెప్పినా తక్కువేనని, సంక్షేమ పథకాలు ఏ విధంగా ప్రజల్లోకి వెలుతున్నాయో... అధికార యంత్రాంగం అప్రమత్తమై పథకాల లోటు పాట్లు ప్రభుత్వాలకు తెలియజేసి పథకాలు అమలు తీరు ఖచ్చితంగా ఉండేలా మీడియా చేస్తుందని అన్నారు. 10-15 సంవత్సరాల క్రితం ప్రింట్ మీడియాలో వచ్చే వార్తల పట్ల చాలా ప్రాముఖ్యం ఉండేదని ఇప్పుడు పరిస్థితి మొత్తం మారి పోయిందన్నారు. సోషల్ మీడియా ద్వారా అరచేతిలో ప్రపంచం వచ్చేసిందని అంతేకాకుండా ఫేక్ న్యూస్ వ్యాప్తిని అరికట్టాలని, ఫేక్ న్యూస్ అనేది నిజమో కాదో నిర్ధారణ అయ్యే వరకు అది వాస్తవంగానే ఉంటుంది. అలాంటి న్యూస్ పట్ల మనం అప్రమత్తంగా ఉండాలన్నారు. కేంద్ర సమాచారం ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలోని పత్రికా సమాచార కార్యాలయం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు, మీడియాకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం ముఖ్యపాత్ర పోషిస్తోందని వి. బాలకృష్ణ, జాయింట్ డైరెక్టర్, పిఐబి తన స్వాగతోపన్యాసంలో తెలిపారు. జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, ఖచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చాలా ముఖ్యమని ఉమా మహేశ్వరరావు అన్నారు. మీడియాలో విలువలు, అభివృద్ధి జర్నలిజం అంశాలపై ఆయన మట్లాడారు. డిజిటల్ యుగంలో మనం కేవలం వార్తలే కాకుండా మనం వాడే మోబైల్‌ఫోన్లు తరచూ అప్డేట్ చేస్తూ ఉండాలని ఈ సైబర్ యుగంలో మనం డేటాను సురక్షితంగా ఉంచుకోవల్సిన అవసరాన్ని గురించి మరో వక్తసి డాక్ సైంటిస్ట్ జగదీప్‌బాబు అన్నారు. పిఐబి పనితీరుని పి.పి.టి ప్రజెంటేషన్ ద్వారా అంతకు ముందు డిప్యూటి డైరెక్టర్ శ్రీమనస్ కృష్ణ కాంత్ వివరాణ్మాతకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన సిబిసి అధికారి కోటేశ్వరరావు, పి ఐ బి అధికారి శివ చరణ్‌రెడ్డితో పాటు పిబిఐ అధికారులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సేవలు అభినందనీయం

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**





**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఎలాంటి దుర్ఘటనలు లేకుండా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన 50 అడుగుల జాతీయ జెండాతో కూడిన హై మాస్ట్ ఫ్లాగ్ పోల్‌ను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వెబ్ సైట్‌ను ప్రారంభించారు. అనంతరం ఇటీవల మున్నేరు వరదల్లో ప్రమాద స్థాయిలో పని చేసి ప్రాణాలకు తెగించి పౌరులను కాపాడిన ఉత్తమ పోలీస్ సిబ్బంది(30 మంది)కి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇది పోలీస్ కమిషనరేట్ భవనం మాత్రమే కాదని, జిల్లా శాంతి భద్రతలకు చిహ్నం అని అన్నారు. ఒక నాడు ఇది కమాండ్ కంట్రోల్ భవనంగా ఉన్న దాన్ని నాడు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ అరు పోలీస్ కమిషనరేట్‌లుగా చేస్తూ బిల్లు పెట్టే క్రమంలో ఖమ్మంను కూడా కమిషనరేట్ హోదా కల్పించాలని చేసిన విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించి కేసీఆర్ ఖమ్మంను కూడా కమిషనరేట్ బిల్లులో ఖమ్మంను చేర్చి 7వ పోలీస్ కమిషనరేట్‌గా బిల్లులో పెట్టి ఆమోదించారని అన్నారు. ఇది కేవలం బిల్డింగ్ మాత్రమే కాదని, పౌరులకు సామాజిక భద్రత కల్పించే భరోసా కేంద్రం అని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో అనేక సందర్భాల్లో పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు అభినందనీయం అని, జిల్లా వ్యాప్తంగా ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ మంచి జీవన విధానంకు కృషి చేస్తున్న పోలీస్ శాఖను అభినందిస్తున్నని చెప్పారు.

విధి నిర్వహణలో భాగంగా నిత్యం అనేక ప్రాంతాల్లో తిరుగుతున్న క్రమంలో నిత్యం తన వెంటే ఉంటు ఎప్పటికప్పుడు పోలీస్ సేవలు అందిస్తున్న ప్రతి ఒక్క సిబ్బందికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా పోలీస్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీ.పీ గౌతమ్, సుడా ఛైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ గజ్జెల లక్ష్మీ, అదనపు డిసిపి కుమార స్వామి, ఏఆర్‌సీ బోస్, ఏసీపీలు పీవీ గణేష్, బస్వా రెడ్డి, రెహమాన్, రామానుజం, ప్రసన్న కుమార్, సారంగపాణి, రవి, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.






## మంత్రి పువ్వాడకు అభినందనలు తెలిపిన జిల్లా ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ సభ్యులు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ నాయకులు పునుకొలు రాంబ్రహ్మం ఆధ్వర్యంలో ఎల్.రవికుమార్, శ్రీమన్నారాయణ, మోతీలాల్, వృద్ధి, కిషన్‌రావు, మనోహర్‌రావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్‌రావు, సుధాకర్, రవీంద్రనాథ్ కలిసి అభినందనలు తెలిపారు.

## విదేశీ దంపతులకు బాలిక దత్తత

**కలెక్టర్ వీపీ గౌతమ్ వెల్లడి**

**ఖమ్మం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** మన దేశం కాదు.... మన రాష్ట్రం కాదు.... మన ఊరు కాదు.... ఎక్కడో... తల్లి కేరళ, తండ్రి ఆస్ట్రేలియా, ఇద్దరు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా స్థిరపడ్డారు. ఈ దంపతులు భారత దేశం నుండి అనాథ బాలికని దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇంటర్నెట్‌లో భారత దేశం పిల్లల దత్తత గురించి తెలుసుకొని అక్కడి వర్గాల సూచన మేరకు భారత దేశం పిల్లల దత్తత గురించి ఆరా తీశారు. కేంద్ర శిశు మహిళా సంక్షేమ శాఖ ద్వారా అధికారికంగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. కేర్.ఎన్ఐసి. ఇన్ లో బాలిక దత్తత కోసం దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఖమ్మం కలెక్టర్ విపి గౌతమ్‌తో వీడియో కాల్ నందు మాట్లాడి వివరాలు తెలుసుకుని వారి ధృవపత్రాలు పరిశీలించి వారు సమర్పించిన పత్రాలన్నీ పక్కాగా ఉన్నాయని నిర్ధారించి, దత్తతకు అంగీకరించారు. ఈ మేరకు గురువారం నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో విదేశీ దంపతులకు బాలికను (ఎంఆర్.ఫ్లోరిన్ హాకెల్ ఎండ్ మిసెస్ గీనా క్యూరికోసే ఆతేవల్లి) అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పిల్లల దత్తత కావాల్సిన వారు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. కెర్.ఎన్ఐసి.ఇన్ నుండి చట్టబద్ధంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అధికారికంగా దత్తత కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ దత్తత కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, డీసీపీవో విష్ణు వందన, పీవోఐసీ సోని తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**-ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికి జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి -పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణకు దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా ఉత్తమ ఫలితాలు వస్తాయని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. నెలవారీ నేర సమీక్ష సమావేశం గురువారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజుబుల్ పోలీసింగ్ అమలు చేయాలని, తద్వారా నేరాలు నియంత్రణలో ఉంటాయని అన్నారు. ముఖ్యంగా నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని బహిరంగ మద్యం సేవించడం, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. విచారణలో ఎస్సీ, ఎస్టీ, పోక్సో, ఎన్‌డీపీఎస్ యాక్ట్ కేసులతో పాటు దీర్ఘకాలిక పెండింగ్ కేసులు, తీవ్రమైన కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించటంతో పాటు ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికి జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, అడిషనల్ డిసిపి కుమారస్వామి, ట్రైనీ ఏఎస్పీ అవినాష్ కుమార్, ఏసీపీలు గణేష్, భస్వారెడ్డి, రహెమాన్, రామనుజం, ప్రసన్నకుమార్, రవి, శివరామయ్య, సాంబరాజు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఏఓ అక్తరూనీసా బేగం పాల్గొన్నారు.

## జయహో భారత్, జయహో ఇస్రో

**ప్రియదర్శిని విద్యార్థినుల సంబురాలు**

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 24, ప్రభాతవార్త :**



చంద్రయాన్ 3 సక్సెస్ కావడంతో ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలు సంబురాలు చేసుకున్నారు. చంద్రయాన్ 3లోని విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై కాళ్ళు మోపే అపురూప ఘట్టాన్ని కళాశాల విద్యార్థినీలు డిజిటల్ స్క్రీన్‌పై తిలకించడం జరిగింది. చంద్రయాన్ 3 విజయవంతం కావడం పట్ల విద్యార్థినులు, అధ్యాపకులు జాతీయ జెండా తో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డా॥కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ.... ఇస్రో శాస్త్రవేత్తల పరిశోధనను అభినందించారు. ఈ పరిశోధన ద్వారా భారతదేశం ఉన్నత శిఖరాలను చేరుకుందని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ.... మువ్వన్నెల జెండా చంద్రుని ముద్దాడటం దృశ్యాలను చూడడం చాలా ఆనందం కలిగించిందని, భారత దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలకు విస్తరించిందని, ఈ ప్రయోగం విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి గోపాల్ మాట్లాడుతూ... ఇటువంటి ప్రయోగాలు విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలకు ప్రేరణ కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ జిప్మర్లో సీట్లు సాధించిన న్యూవిజన్ విద్యార్థులు





**ఖమ్మం విద్యా విభాగం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** న్యూవిజన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆలిండియా ర్యాంకులతో దేశంలోని ప్రఖ్యాత మెడికల్ కళాశాలలు ఎయిమ్స్, జిప్మర్లో మెడికల్ సీట్లు సాధించినట్లు కళాశాల ఛైర్మన్ సీహెచ్ జికె ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్, డైరెక్టర్ గోపిచంద్‌లు తెలిపారు. ఇటీవల జరిగిన మొదటి విడత కౌన్సిలింగ్‌లో ఆలిండియా 96వ ర్యాంకు సాధించిన న్యూవిజన్ కళాశాల విద్యార్థి బి ధనుష్ 695మార్కులు , జిప్ మర్ పాండిచ్చేరిలో సీటు సాధించినట్లు తెలిపారు. డి జతీన్ ఆలిండియా ర్యాంకు 144, భువనేశ్వర్ ఎయిమ్స్ బి షర్మిల ఆలిండియా ర్యాంకు 188, మంగళగిరి ఎయిమ్స్‌లో సీట్లు సాధించడం జరిగిందని తెలిపారు. తమ కళాశాల నుంచి ప్రతి ఏడాది ఎయిమ్స్, జిప్మర్‌లలో సీట్లు సాధించడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. అదే విధంగా తదుపరి కౌన్సిలింగ్‌లో రాష్ట్రంలోని ఉత్తమ మెడికల్ కళాశాలలో 30 నుండి 35మెడికల్ సీట్లు న్యూవిజన్ కళాశాల విద్యార్థులు సాదించబోతున్నారని తెలిపారు.

2022-23జెఇఇ మెయిన్ అడ్వాన్స్ ఫలితాలలో తమ కళాశాల నుండి 45మంది విద్యార్థులు ఐఐటీ సీట్లు సాధించారని, ఎన్ఐటీ 43మంది , ఐఐటీ 18మంది, బిట్స్ 2మంది సీట్లు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు కృషి చేసిన అధ్యాపకులకు ధన్యవాదములు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.




## సింగరేణి ఆస్పత్రిలో ఓబీ కార్మికులకు వైద్యం అందించాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఐఎన్‌టీయూసీ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మహాలక్ష్మీ, దుర్గ, వీపీఆర్ ఓబీ కంపెనీలలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి వైద్యశాలలో వైద్యసేవలు అందించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గురువారం ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్, సలహాదారులు పుచ్చకాయల శంకర్, సామా శ్రీనివాసరెడ్డి, నామా వెంకటేశ్వరరావు, రాజలింగు, ప్రశాంత్, ఉప్పన్న, శ్రీధర్, నగేష్‌నాయుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



మణుగూరు మండల కేంద్రంలోని అమ్మానాన్న వృద్ధాశ్రమంలో గురువారం సీనియర్ సిటిజన్స్‌డే సందర్భంగా మణుగూరు లీగల్‌సెల్ ఆధ్వర్యంలో మణుగూరు కోర్టు జూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. బార్‌అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాసరావు, నిర్వాహకులు భూక్యా ప్రసాద్, న్యాయవాదులు రామ్మోహన్‌రావు, భాస్కర్‌రావు, మధుసూదన్‌రావు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్‌కు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సీనియర్ సిటీజన్స్‌డే సందర్భంగా మణుగూరు పట్టణానికి చెందిన బేతంచర్ల వేంకటకోటయ్య, డాక్టర్ దుస్సా సమ్మయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ మీరాహుస్సేన్, బేతంచర్ల వెంకటేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, కృష్ణమోహన్, అడబాల నాగేశ్వరరావు, కృష్ణప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ప్రభుత్వవిప్ రేగా

*అశ్వాపురం,ఆగస్టు24,ప్రభాతవార్త.*



మండలంలో పలు అభివృద్ధి పనులకు గురువారం ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు శంకుస్థాపనలు చేశారు.మల్లెలమడుగు ఎస్టీకాలనీ నుండి రేగా కాలనీవరకు 82లక్షల రూపాయల వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణం,తుమ్మలచెరువు నుండి వెంకటాపురం ముస్లిం కాలనీవరకు 1.20కోట్ల రూపాయల అంచనావ్యయంతో బిటి రోడ్డు నిర్మాణం,మొండికుంట పంచాయతీలోని బీజీకొత్తూరు నుండి నవోదయ పాఠశాలవరకు 1.50కోట్ల రూపాయల అంచనావ్యయంతో బిటి రోడ్డు నిర్మాణం,ఆనందాపురం నుండి నెల్లిపాకమీదుగా మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవరకు 2.25కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణం,గొల్లగూడెం నుండి గొందిగూడెంరోడ్డు మీదుగా అశ్వాపురం మెయిన్‌రోడ్డు వరకు 55లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు,అమెర్దా నుండి అంబేద్కర్‌నగర్ వరకు 42లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణం, కొమ్ముగూడెంలో 30లక్షల రూపాయలు, మంచికంటినగర్‌లో 80లక్షల రూపాయలు,జగ్గారం నుండి ఊకెవారిగుంపు వరకు 75లక్షల రూపాయలతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్య క్రమంలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,తహశీల్దార్ ఎం రమాదేవి,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లెప్రసీ సర్వేను పరిశీలించిన నోడల్ ఆఫీసర్ దయామణి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



మణుగూరు పీహెచ్‌సీ పరిధిలోని కుంకుడుచెట్లగుంపు సుందరయ్య నగర్‌లో జరుగుతున్న లెప్రసీ సర్వేను గురువారం పీహెచ్‌సీ నోడల్‌ఆఫీసర్ దయామణి పరిశీలించారు. అనుమానిత కేసులు ఏమైనా ఉంటే వెంటనే నమోదుచేసుకోవాలని సూచించారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**- వసతిగృహంలో హెల్త్‌క్యాంపు:** మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం లంకమల్లారం గ్రామంలోని టీటీడబ్ల్యూయూఆర్‌జేసీ హాస్టల్ నందు హెల్త్‌క్యాంపు ఏర్పాటుచేసి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. డాక్టర్ శివకుమార్, సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, దయామణి, రాంప్రసాద్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా నివారణచర్యలు

*అశ్వాపురం,ఆగస్టు24,ప్రభాతవార్త.*



మండలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వుండేందుకు మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఆధ్వర్యంలో గురువారం ప్రభావిత ప్రాంతాలలో నివారణ చర్యలు చేపట్టారు. కళ్యాణపురం, వలస గొత్తికోయలు నివసించే రాయనపేటలో రెండవసారి దోమలమందు పిచికారి చేయించారు.చింతిర్యాల,గొల్లగూడెం పంచాయతీలోని సర్వాయిపాడు బంజరలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి, నివాస ప్రాంతాలలో పైరాత్రం స్పెస్ పిచికారి చేయించారు.రాపిడ్ ఫీవర్‌సర్వే నిర్వహించారు.జ్వరంతో బాధపడుతున్న వారి రక్తనమూనాలను సేకరించి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పంపించి రిపోర్టుల ఆధారంగా వైద్యాధికారి సంకీర్తన సూచనలమేరకు మందులు పంపిణీ చేశారు.పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని,నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్య క్రమంలో గొల్లగూడెం సర్పంచ్ పొడియం సుజాత,సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్,ఎంఎల్‌హెచ్‌పి మౌన్య,హెల్త్ అసిస్టెంట్ రాజేష్,కిరణ్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యను కలిసిన మాజీ ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గాంధీభవన్‌లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ధరఖాస్తు చేసుకున్న సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను మర్యాదపూర్వకంగా కలిసినట్లు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో 20కుటుంబాలు చేరిక

*అశ్వాపురం,ఆగస్టు24,ప్రభాతవార్త.*



మండలంలోని నెల్లిపాక బంజర పంచాయతీలో గురువారం 20కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు హాజరైన ప్రభుత్వవిప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.బీజేపీకి చెందిన పాటి చంద్రశేఖర్,కాంగ్రెస్‌పార్టీకి చెందిన వార్డుసభ్యురాలు నకిరికంటి సావిత్రితో పాటు ఇతర పార్టీలకుచెందిన 20కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమపథకాలు,అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు ఆకర్షితులవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,నెల్లిపాకబంజర సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ,రామచంద్రాపురం ఎంపీటీసీ గాదె జయ,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, నాయకులు ఈదర సత్యనారాయణ,సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి,వెన్న అశోక్‌కుమార్, గాదె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారీ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



డెంగ్యూ,మలేరియా వ్యాధుల నివారణకు మండల కేంద్రంలోని సీతారంపురం,కరకగూడెం గ్రామాల్లో వైద్యారోగ్య శాఖ ఆద్వర్యంలో గురువారం ఫ్రైరిత్రం, డిటిడి, దోమల మందు పిచికారీ చేశారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు డా.మధు మట్లాడుతూ..ప్రస్తుతం వర్షాకాలం కావడంతో దోమకాటుతో వ్యాప్తి చెందే డెంగీ,మలేరియా వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.గ్రామంలోని ప్రతీ ఇంటిని పరిశీస్తున్నామని దోమలున్న ప్రాంతాలను గుర్తించి దోమల మందును పిచికారీ చేస్తున్నమని దోమల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.జ్వరం వచ్చిన వారు వెంటనె ప్రభుత్వాసుపత్రికివచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని సూచించారు.ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. స్థానిక సర్పంచ్ ఊకే రామనాథం,ఉప సర్పంచ్ రావుల రవి,కార్యదర్శి శామ్ సుందర్‌రెడ్డి,వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## మణుగూరులో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి

*మణుగూరు రూరల్,ఆగస్టు 24 ప్రభాతవార్త:*

మణుగూరు మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలని సిపిఐ మండల,పట్టణ కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. గురువారం సిపిఐ నాయకులు జంగం మోహన్‌రావు,దుర్గ్యాల సుదాకర్‌లు మండల పరిధిలోని సుందరయ్యనగర్,సమితిసింగారం,దమ్మక్కపేట,కొత్త మల్లెపల్లి అనేక గ్రామాలను సందర్శించారు. గ్రామాల్లో డెంగ్యూ,మలేరియా,విష జ్వరాలతో ప్రజలు అనేకమంది ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టు తిరుగుతూ నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని సంబంధిత అదికారులు స్పందించి హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మండలంలో రేణుకా చౌదరి విస్తృతంగా పర్యటన

*గుండాల, ఆగస్టు 24 ప్రభాతవార్త :*

బిఆర్‌యస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కాంగ్రేస్ పార్టీలో చేరుతారంటూ ప్రచారం జరుగుతుందని మా పార్టీలోకి వస్తానంటే కాదనం అని కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి అన్నారు. మండలంలో పల్లెనిద్రలో భాగంగా జగ్గాయిగూడెం గ్రామంలో బుధవారం రాత్రి బసచేసారు. గురువారం వరద ముంపుకు గురైన ముత్తాపురం, సాయనపల్లి, దామరతోగు, జగ్గాయిగూడెం తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. స్వయంగా ట్రాక్టర్‌తోలుతూ కార్యకర్తలను వెంటబెట్టుకొని రైతులతో కలిసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలిసి వరి మళ్లలో నాటువేసారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి



రేణుకాచౌదరి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుధీర్గ కాలంగా రాష్ట్ర మంత్రిగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరావు కాంగ్రేస్ పార్టీలోకి వస్తానంటే స్వాగతిస్తామని గంగా నదిలాంటి పార్టీ కాంగ్రేస్ పార్టీఅన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి కాలంగడుపుతున్నారని నాళ్ళు, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కిన కేసీఆర్ అవకాశం,అమ్మకం, అప్పులు, ఖజ్జాలతో మందుకు వెళుతున్నారని ఆరోపించారు. మాయ మాటలు చెప్పడంలో కేసీఆర్‌ను మించిన మరొక వ్యక్తి ఎక్కడా లేడని ఎవరినైనా తన అవసరం కోసం వాడుకోవడం అనంతరం వదిలివేయడం తనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ధరణితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బంగారు తెలంగాణ పేరుతో వారి కుటుంబం మాత్రమే బాగుపడిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. హైదరాబాద్‌లోని విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం సరైంది కాదని మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేసారు. కేసీఆర్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ పర్యటనలో పార్టీ నాయకులు పెబోయిన ముత్తయ్య, కోడెం ముత్యమాచారి, కృష్ణారావు, బట్టా విజయ్‌గాంధీ, కల్తి జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్న ఎమ్మెల్సీ

## -పార్టీ అధినేత మాట బేఖాతర్

### -అనుచర వర్గంతో రహస్యభేటీలో ఎమ్మెల్సీ

*మహబూబాబాద్, ఆగస్టు24, ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇటీవల ప్రకటించిన పార్టీ టికెట్‌లలో మహబూబాబాద్ నియోజకవర్గానికి సిట్టింగ్‌లో ఉన్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కే టికెట్ కేటాయించిన విషయం విదితమే. దీంతో మానుకోటకు చెందిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పావులు కదుపుతూ రాహస్యబేటీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ రహస్యబేటీ



ఆంతర్యం ఎంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక వైపు పార్టీ అధినేత సిఎం కేసీఆర్ అసమ్మతులను బుజ్జగించి పార్టీ టికెట్ కేటాయించిన వారికే సహకరించాలని ఆదేశాలు జారిచేయగా వాటిని భేఖాతర్ చేస్తూ ఎమ్మెల్సీ తన అనుచర వర్గంతో సమావేశాలు ఏర్పాటు చేస్తుండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని సర్వేలను క్రోడీకరించి గెలుపుగుర్రాలకే టికెట్‌లు ఇచ్చారని సమాచారం. పార్టీలో అంతా సమంజసంగా జరుగుతున్న తరుణంలో ఎమ్మెల్సీ తీరుతో నియోజకవర్గ కార్యకర్తల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి నష్టం కలిగేలా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఇదివరకే సిఎం కేసీఆర్ చెప్పగా ఇప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాల్సిందేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ చర్చకు తెరపడాలంటే కొన్నిరోజులు ఆగాల్సిందే.

## సకాలంలో బియ్యం సప్లై చేయాలి

*సీరోలు, ఆగస్టు24, ప్రభాతవార్త*



మండలంలోని రేషన్‌డీలర్లు సకాలంలో ప్రజలకు రేషన్‌బి య్యం అందజేయాలని సీరోలు ఎస్సై రమాదేవి తెలిపారు. గురువారం అకస్మికంగా మండలంలోని ఉప్పరగూడెం, తాళ్లసంకీస, మొద్దుగలగూడెం గ్రామాల్లో రేషన్‌షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అవకతవకలకు చోటులేకుండా లబ్ధిదారులకు రేషన్ బియ్యాన్ని అందజేయాలన్నారు. ప్రతి నెల తనిఖీలు ఉంటాయని ఎస్సై తెలిపారు.

## ఆసుపత్రి అద్దాలు ధ్వంసం చేసినవారిపై కఠిన చర్యలు

*కురవి, ఆగస్టు24, ప్రభాతవార్త*



మండలంలోని మొద్దుగల గూడెం గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం కిటికి అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గురువారం సీరోలు ఎస్సై రమాదేవి ఆసుపత్రికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి అద్దాలను ధ్వంసం చేసిన వారిని త్వరలోనే పట్టుకుంటామని అన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయి చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఆమె వెంట ఏఎన్ఎం కళ్యాణి, ఆశాలు లైల, సునిత తదితరులు ఉన్నారు.

## వీరభద్రున్ని దర్శించుకున్న ఒరిస్సా ఎమ్మెల్యే



*కురవి, ఆగస్టు24, ప్రభాతవార్త*

భద్రకాళి సమేత వీరభద్రస్వామిని గురువారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన శాసనసభ్యుడు బూధాన్ ముర్మ గురువారం దర్శించుకున్నారు. అనంతరం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బూత్‌స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు కలసి పనిచేసి బిజెపి పార్టీ అభివృద్ధికోసం పాటుపడాలన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగులోతు దేవికనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్‌గౌడ్, కొణతం పెంటయ్య, నర్సింగం అశోక్, కోడి రామకృష్ణ, మాలోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న శివరాజ్ గౌడ్

*భువనగిరి ప్రభాతవార్త:*

భువనగిరి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి టికెట్ కోసం సర్పంచ్ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పశ్చిమట్ల శివరాజ్ గౌడ్ గురువారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విభాగం అధికారికి దరఖాస్తు చేసుకున్నారు. వివిధ వాహనాలలో ఆయన మద్దతుదారులు గాంధీభవన్‌కి రాగా వారితో కలిసి టికెట్ కోసం దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో వల్లందాస్ ఆదినారాయణ, ననం కృష్ణ, శ్రీనివాస్ చారి, ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్, చుక్క స్వామి, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ఎర్ర శ్రీరాం ఉన్నారు.




## సర్వాయిపాపన్నగౌడ్ జీవితం స్ఫూర్తిదాయకం



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు24, ప్రభాతవార్త*

బహుజనులందరికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం స్ఫూర్తిదాయకం అని మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా గురువారం పద్మశాలిభవన్‌లో జిల్లా కమిటీ అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నిజాం రాజరీక పాలనను వ్యతిరేకిస్తూ బడుగుబలహీన వర్గాలను కూడగట్టుకొని రాజ్యాధికారం కోసం తిరుగబడిన దీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఆనాడు జైల్లో ఉండి గెరిల్లా సైన్యాన్ని తయారుచేసుకొని గొల్కొండకోటను మొట్టమొదటిసారిగా స్వాదీన పర్చుకున్న మహాయోధుడు సర్వాయిపాపన్న అని అన్నారు. అలాంటి మహావీరుని జీవితచరిత్రను అన్ని తరగతుల పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. పాపన్న జీవితం నేటి తరాలకు ఆదర్శప్రాయం అని అన్నారు. కులమతాలకు అతీతంగా పోరాడి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తనూరి శ్రీనివాస్‌గౌడ్, ముత్యం వెంకన్నగౌడ్, సమ్మెట వెంకన్నగౌడ్, గోపగాని వెంకట్‌గౌడ్, మంద రామారావు గౌడ్, బుడిగే భద్రసేనగౌడ్, లింగాల వీరభద్రంగౌడ్, బొమ్మగాని మహేష్‌గౌడ్, గడ్డంసమ్మయ్య,మద్దెల శ్రీనివాస్ గౌడ్, సదానందంగౌడ్, సంజీవగౌడ్, బైరు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## అనాథపిల్లలకు దుప్పట్లు పంపిణి



*గార్ల, ఆగస్టు24 ప్రభాతవార్త:*

స్థానిక బాలభవన్ అనాథపిల్లలకు జస్టఫర్ లివింగ్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గండి సీతారాములు, గీత దంపతులు గురువారం టిడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అద్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, మేజర్‌సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ముఖ్యఅతిథులు పాల్గొని వారి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణి చేశారు. తొలుత అనాథపిల్లలకు అన్నదానం ఏర్పాటు చేసి అనంతరం దుప్పట్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సమాజంలో నిరుపేదలు, అనాథలకు తమ వంతుగా సహాయం అందించాలనే లక్ష్యంగా సంస్థను ఏర్పాటు చేసి గత 8సంవత్సరాలుగా సమాజంలో సేవలు అందించడం అభినందనీయమన్నారు. సంస్థయొక్క లక్ష్యాలను ఆదర్శంగా తీసుకొని సమాజసేవకు యువత ముందుకు రావాలని వారు కోరారు. అనంతరం బాలభవన్ పాఠశాల యాజమన్యంను సంస్థ దంపతులు శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాద్యక్షులు షేక్ బుడాన్, సహాయకార్యదర్శి రావూరి ప్రశాంత్, కాంగ్రేస్ నాయకులు జవ్వాజి శ్రీనివాస్, శేరిపురం మాజిసర్పంచ్ జిగట వెంకన్న, సీనియర్ జర్నలిస్ట్ మణికుమార్, పాఠశాల ఉపాద్యా యులు, సిబ్బంది ఫక్కి దిలీప్, కిరణ్‌కుమార్, శేఖర్, శ్రావణి, కవిత, తదితరులున్నారు.

## పూలే విగ్రహం వద్ద బీసీ సంఘం నిరసన

*భువనగిరి ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే చౌరస్తా పూలే విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంగం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి అధ్యక్షతన బీసీ సంక్షేమ సంఘంసమావేశంలో జాతీయ అధ్యక్షులు జూజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ 23 సీట్లకే బీసీలను పరిమితి చేయడం కావాలని బీసీలను రాజకీయంగా అధికారం దక్కకుండా అణగదొక్కడమే అని, బీఆర్ఎస్ పార్టీని బీసీల ద్రోహి పార్టీగా మేము ప్రకటిస్తున్నామన్నారు.

## దేశం గర్విస్తోంది



*ఆలేరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:*
చంద్రయాన్ 3 విజయవంతమైనందున దేశమంతా గర్వపడుతుందని జిల్లా ఉన్నత పాఠశాల ఆలేరు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్ అన్నారు. చంద్రయాన్ 3 విజయవంతమైన సందర్భంగా గురువారం ఆలేరు ఎన్సీసీ యూనిట్ ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమాన్ని హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రుడు దక్షిణ ధ్రువంపై చంద్రయాన్ 3 విజయవంతంగా ల్యాండ్ అయినందుకు సృష్టించిన సందర్భంగా దేశం గర్వపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్సీసీ క్యాడెట్ల ద్వారా ఇస్రో అనే అక్షరాలు రూపొందించి వారికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి, మంద సోమరాజు, సాంబశివ, నవీన్, ఖాజా అలీ, రవి, లక్ష్మమ్మ, కవిత, మేరీ, స్వర్ణలత, విజయలక్ష్మీ, మీరా, దుర్గమ్మ, క్యాడెట్లు కమ్మంపల్లి శ్రీజస్విని, సీస వైష్ణవి, బాను, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి



*ఆలేరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:*
తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర, ద్వితీయ మహాసభలను సెప్టెంబర్, 4, 5 తేదీలలో, పద్మశాలి భవన్, బొట్టుగూడెం, నల్గొండలో జరిగే చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను చేనేత కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రహదారి బంగ్లాలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గట్టు రాజు, కార్యదర్శి మెరుగు శ్రీదర్, కందగట్ల శ్రీనివాస్, చింతకింది గిరిప్రసాద్, చింతకింది వేణుగోపాల్, వెంగల దాసు, కటకం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రత్యేక పూజలు



*ఆలేరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల మూడోసారి గొంగిడి సునీతను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోజున బీఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, మహేందర్ అన్న యువసేన అధ్యక్షులు జూకంటి వెంకటేశ్ ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్మాత కామిటికారి అశోక్, బీఆర్ఎస్ యూత్ పట్టణ నాయకులు ఎస్‌కే మహమూద్, జింకల భరత్, మైశెట్టి మహేందర్, గూడెపు మాదవ్, రాంమూర్తి, శివ, భరత్, కళ్యాణ్, బరత్, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో విద్యార్థులతో విజయోత్సవ ర్యాలీ




*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:*
చంద్రుని యొక్క దక్షిణ ధృవంపై కాలుమోపిన మొదటి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిన నేపథ్యంలో మండల కేంద్రం అశ్వారావుపేటలో విద్యార్థులతో కలిసి గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు జాతీయ పతాకాలతో పట్టణ వీధుల్లో జై భారత్ జైజై భారత్ నినాదాలతో భారీగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో పలువురు మాట్లాడుతూ చంద్రయాన్ 3 విజయం ద్వారా



ప్రపంచ దేశాల ముందు భారత్ తలెత్తుకొని నిలబడిందని అన్నారు. వందలాది మంది సైంటిస్టుల కృషి ఫలితంగా 140కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరిన క్షణాలు మరుపురానివని అన్నారు. ఈ క్రమంలో భారతదేశం చంద్రయాన్‌ను విజయవంతం చేసి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచి ఎన్నో దేశాలకు మార్గదర్శకమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ విద్యాలయం, సూర్య , గౌతమి, బీసీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సదస్సుకు వెళ్ళిన నాయకులు



*దమ్మపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త:*
మోడీ నియంత పాలనకు చరమగీతం పాడాలని, రైతాంగానికి ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో తలపెట్టిన సదస్సుకు నాయకులు తరలివెళ్ళడం జరిగింది. ఈ క్రమంలో ఖమ్మం రైల్వేస్టేషన్‌లో కలుసుకున్న అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ మోడీ గతంలో భారత రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కేంద్రం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తూ తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసే విధానాలు ఎన్‌డిఎ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ రంగాన్ని కాపాడాలని జాతీయ స్థాయిలో తీసుకున్న పిలుపులో బాగంగా ఢిల్లీ సదస్సుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ నాయకులు రాయల చంద్రశేఖర్, అమర్లపూడి రాము, బుర్ర వెంకన్న, నూపా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ ,దుస్తులు పంపిణీ

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త*
నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు జూనియర్ సహాయకులు, లయన్ క్లబ్ సభ్యుడు నూకల కోటిరెడ్డి సౌజన్య ంతో రూ.30వేల విలువైన కంప్యూటర్, విద్యార్థినిలకురూ.15వేల విలువ గల సివిల్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాలలో 12సంవత్స రాలుగా విధులు నిర్వహిస్తూ పాఠశాల పట్ల ప్రేమాభిమానాలతో అవసరమైన కంప్యూటర్, విద్యార్థులకు సివిల్ దుస్తులను లయన్ క్లబ్ ఆధ్వర్యంలో అందించడం పట్ల కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు ఎంజెఎఫ్ కట్ట శ్రీనివాసరెడ్డి, చిత్రం విశ్వనాథ ం, ఉప్పల లక్ష్మా రెడ్డి, వి.శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని కట్ట మాధవి, ఉపాధా ్యయులు జి.శ్రీదేవి, జె.శ్రీనివాస్, ఎ.అశోక్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, ఎం.యాదగిరి, ఎన్.కోటిరెడ్డి, ఎస్‌కె.సబియా, బి.శంకర్, శబీనా తదితరులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్ సేవాదళ్‌లో ప్రతాప్‌కి స్థానం

*అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త*



కాంగ్రెస్ సేవాదళ్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశ్వారావుపేటకు చెందిన వేముల.ప్రతాప్ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు ఆంగోత్ నమోదు నాయక్ చేతుల మీదుగా గురువారం నాడు అధికార పత్రం అందుకున్నారు. ఇదే క్రమంలో అశ్వారావుపేట మండల సేవాదళ్ అధ్యక్షులుగా ఎండి రెహమూద్ కూడా ఎన్నికయ్యారు. కష్టకాలంలో కాంగ్రెస్ ని అంటిపెట్టుకుని విశేష సేవలందించిన వారందరికీ ఇక్కడ సముచిత స్థానం ఉంటుందని ఈ సభలో మాట్లాడిన వక్తలు పేర్కొన్నారు. త్వరలో రానున్న ఎన్నికల్లో అందరూ సమిష్టిగా పనిచేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం



*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 24 ప్రభాతవార్త:*
రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు ప్రవేశపెడుతూ అమలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక గిరిజన భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు పెంచిన ఆసరా పింఛన్ ప్రొసీడింగ్ కాపీలను నియోజకవర్గంలోని లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా మండలంలోని 74 మంది లబ్దిదారులకు మంజూరి కాబడిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం పేద ప్రజల కోసం ఆలోచిస్తూ వారికి నేరుగా సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తున్నారని అన్నారు. నేడు దివ్యాంగులకు అందజేసే ఆసరా పింఛను రూ.3016ల నుండి రూ.4016లు పెంచారని ఇవి వారికి ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఇందుకుగాను కెసిఆర్‌కు దివ్యాంగుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం బిఎస్ నగర్‌లో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో 10మందికి తేమడ సేకరణ కోసం అవసరమైన పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యసిబ్బంది మాట్లాడుతూ నిక్షయ దివస్‌లో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో క్షయ వ్యాధిపై గల అపోహలను తొలగించి వారికి సరైన ఆరోగ్య సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీనివాస్, టిబి సూపర్ వైజర్ ప్రసాద్, ఆరోగ్య సహాయకులు ప్రసాద్, ఆశా కార్యకర్త నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# కోతుల దాడులతో గ్రామాల్లో నెలకొన్న భయాందోళనలు

## నియంత్రణలో విఫలమైన గ్రామ పంచాయతీలు

కారేపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :

సింగరేణి మండలం వ్యాప్తంగా రోజురోజుకు కోతుల బీభత్సం పెరిగిపోతుంది. పలు ప్రాంతాలలో కోతులు దాడులు చేసిన సంఘటనలో పలువురికి గాయాలవుతున్న గ్రామ పంచాయితీలో కోతుల నివారణలో పూర్తిగా విఫలమవుతున్నట్లు తెలుస్తుంది. రోజురోజుకు వానరాల దాడులు పెరిగిపోవడంతో సామాన్య ప్రజానీకం గ్రామాల్లో నడిచి వెళ్ళేందుకు కూడా భయపడుతున్నారు. రాత్రి సమయాల్లో సైతం విద్యుత్ దీపాల వద్ద కోతులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఇటీవల కాలంలో మాదారం, పెరుపల్లి ఇతర ప్రాంతాలలో కోతులు ఇండ్లలో ఉన్న పలువురిని గాయపరచడంతో ఆస్పత్రి పాలయ్యారు. ఇకపోతే



పంట పొలాల పరిస్థితి దయానీయంగా మారింది. వరి పొలాల్లో వరి ఈనె ధవలో ఉన్న తరుణంలో నష్టపరుస్తున్నాయి. దుకాణాల నుండి సామానులు తీసుకునేవారి సైనా పిల్లలపైనా కోతులు ఆకారణంగా దాడులుచేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. కోతులను పట్టుకునే విషయంలో పంచాయితీలు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తూ వెనుకాడుతున్న కారణంగా ఆయా గ్రామాలలో విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీలకు బాధ్యతలు అప్పగించాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయితీలకు వచ్చే నిధులే తమ పర్యవేక్షణకే సరిపోవడంలేదని కోతులు పట్టివేసేందుకు ఎక్కడ నుండి నిదులు సమకూర్చాలని పలువురు సర్పంచ్లు అంటున్నారు. కారేపల్లిలో గల కేజీబీవీలో పక్కనే చెట్లు ఉన్నాయి. తీవ్రంగా వరద కాల్వ ఉండటంతో పాటు వివరీతమైన చెట్లు ఉండదంతో విద్యాలయ ప్రాంగణంలోనే విపరీతమైన కోతులు సంచరిస్తుండటంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భోజన సమయంలో ఏ మాత్రం ఆదమరిచినా అన్నం ప్లేట్లను ఎత్తుకుని కోతులు తీసుకెళ్ళున్నాయి. ఇకపోతే కారేపల్లి స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల, టీసీ కాలనీ,రైల్వే స్టేషన్ బజారులో వందలాది కోతులు రహదారి మార్గంపైన సంచరిస్తూ తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాయి. ఇప్పటికైనా పంచాయితీల్లో కోతుల బెడద నివారించే క్రమంలో చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.




## దివ్యాంగులకు మంజూరి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే



కారేపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :

సింగరేణి మండలానికి చెందిన దివ్యాంగులకు గురువారం వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ ప్రభుత్వం పెంచిన పెన్షన్ మంజూరి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, సర్పంచ్లు మాలోత్ కిషోర్, బానోత్ కుమారి, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, నాయకులు అజ్మీర వీరన్న, కో ఆప్షన్ ఎండి హనీఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్‌భూక్యా రాంకిషోర్, యువజన నాయకులు బానోత్ కోటి, ఎర్రబెల్లి రఘు, బానోత్ వీరన్న, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయం వద్ద చేతి పంపునకు మరమ్మత్తులు



కామేపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :

కామేపల్లి మండలం గోవిందాల బంజర గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద హ్యాండ్ పంపును గురువారం రిపేర్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ రవి, కార్యదర్శి విజయ, ఎంపీటీసీ సునీత, లక్ష్మీ, నారాయణల ఆద్వర్యంలో మరమ్మత్తు పనులను బోరు మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు. దీంతో భక్తులు, గ్రామస్తులకు నీటి సదుపాయం మెరుగుపడింది.

## తహశీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



కామేపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :

కామేపల్లి తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కుందూరు లక్ష్మీని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య గురువారం మర్యాదపూర్వకంగా స్థానిక కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు భూక్యా లాలు, నల్లమోతు వెంకటనర్సయ్య, మాలోత్ బావ్‌సింగ్, గండు సాగర్, బి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘం ఆధ్వర్యంలో నిరసన

తిరుమలగిరి 24 (ప్రభాతవార్త)

రాష్ట్రంలో 60 శాతం మంది ఉన్న బడుగు బలహీన వర్గాలకు బిఆర్ఎస్ పార్టీ 23 సీట్లు కేటాయించినందుకు నిరసనగా మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కేటాయించిన సీట్లను పున పరిశీలించి రీ సర్వే చేయించుకొని బిసిలోని కులాలకు టికెట్లు కేటాయించాలని కోరారు. బిజెపి, కాంగ్రెస్‌తో పాటు అన్ని పార్టీలు అన్ని కులాలకు జనాభా ధమాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు మల్లయ్య, అంబటి మహేష్ గౌడ్, ఎల్సోజు చంటి చారి పాల్గొన్నారు.

## మీరు శాస్త్రవేత్తలుగా ఎదగండి



కామేపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :

భారత దేశ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రాజెక్ట్ ఘన విజయం సాధించింది. విక్రమ్ లాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు చంద్రునిపై సాఫ్ట్ లాండింగ్ సాధించాయి. దీనితో చంద్రునిపై దక్షిణ ధృవాన్ని చేరిన ప్రపంచంలో మొదటి దేశంగా భారత చరిత్ర పుటలలో నిలిచిపోయింది. ఈ ఘనతను సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. జై ఇస్రో, జైజై ఇస్రో, జయహో ఇస్రో, జై భారత్, జైజై భారత్, జయహో భారత్ నినాదాలు చేస్తూ గ్రామ వీధులలో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ముచ్చర్ల సర్పంచ్ జాయి లూసీ , హెచ్ఎం కామేశ్వరరావు, ఎస్సీవో కన్వీనర్ పెసర ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.... ఇస్రో శాస్త్రవేత్తలు సాధించిన ఘన విజయాన్ని పిల్లలకు వివరిస్తూ, భవిష్యత్తులో మీరు కూడా బాగా చదివి సైంటిస్టులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

## న్యాక్ ట్రైనింగ్ సెంటర్

కామేపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :

కామేపల్లి మండల, పరిసర గ్రామస్తులకు మంచి అవకాశం లేబర్ కార్డు ఉండి 45సంవత్సరాలలోపు వయస్సు కలిగిన ప్రతి వ్యక్తి 14రోజుల ఉచిత శిక్షణ (తర్ద్) బ్యాచ్ కామేపల్లిలోని ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా ఉన్న రైతు వేదికలో ఈ నెల 28 నుండి ఇవ్వబడునని తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 24 నుండి తీసుకోబడునని తెలిపారు. శిక్షణ ఇచ్చే కోర్సులు...... ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ అండ్ శానిటేషన్, తాపిమేస్త్రీ, పెయింటింగ్ అండ్ డెకరేషన్, రాడ్ బెండింగ్ పై కోర్సులలో 15రోజులు ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వబడును. ట్రైనింగ్ సమయంలో భోజనం, టీ షర్ట్, హెల్మెట్, బ్యాగ్, బుక్, పెన్ ఉచితంగా ఇవ్వబడును. ట్రైనింగ్ పూర్తి అయిన వారికి రోజుకి రూ. 300లు చొప్పున 15రోజులకు రూ. 4,500లు స్టైఫెండ్ మీ బ్యాంక్ అకౌంట్‌లో జమ అవుతాయన్నారు. శిక్షణ కోసం కావాల్సిన పత్రాలు.... ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ 3, లేబర్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ ఇవ్వగలరని తెలిపారు. వివరాలకు.... వెంకటరావ్ 9440242942, సుధాకర్ 6300977096నెంబర్లను సంప్రదించాలని నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎండి హసీబ్ తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

జాజిరెడ్డిగూడెం 24 (ప్రభాతవార్త)

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్య అధికారి డాక్టర్ అర్జున్ కోరారు. గురువారం కాసర్లపాడులో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందించే గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు వైరాకు బానోతు మదన్‌లాల్ రాక

### వెంకటాయపాలెం నుంచి వైరా వరకు ర్యాలీ

వైరా,ఆగస్ట్24,(ప్రభాతవార్త):



ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా బానోతు మదన్‌లాల్‌ను ప్రకటించిన తర్వాత తొలిసారి వైరా నియోజకవర్గానికి శుక్రవారం వస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వైరా, కొణిజర్ల, ఏన్కూరు, జూలురుపాడు, కారేపల్లి మండలాల నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున బానోతు మదన్‌లాల్‌కు స్వాగతం పలికేందుకు వెంకటాయపాలెం వదనద ఉన్న కలెక్టరేట్ సమీపంలో ఖాళీ ప్రదేశం వద్ద మదన్‌లాల్‌కు స్వాగతం పలికి భారీ బైక్ ర్యాలీతో వైరా వరకు చేరుకుంటుంది. ఈ స్వాగత ర్యాలీలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని వైరాలో బానోతు మదన్‌లాల్ క్యాంపు కార్యాలయం తెలిపింది.

## ఓటరు జాబితాపై సమీక్ష సమావేశం

తుంగతుర్తి 24 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాపై నియోజకవర్గ స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 21న ప్రచురించిన ఓటరు జాబితాపై ఏలాంటి ఆక్షేపణలు ఉన్న వచ్చే నెల 19వ తేది లోగా దరఖాస్తు చేయాలన్నారు. అనంతరం వాటిని పరిశీలించి వచ్చే నెల 28వ తేదిన తొలగిస్తామని అన్నారు. అక్టోబర్ 4వ తేదిన ఓటరు లిస్టు ఫైనలైజేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 26 మరియు 27వ తేది అక్టోబర్ రెండు మాడవ తేదిలలో ఓటర్ నమోదుపై స్పెషల్ క్యాంపియన్ నిర్వహిస్తున్నందున ఆయా గ్రామాల్లో ఉన్న బిఎల్ఓలు వారి వారి పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి ఓటర్ నమోదు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. అనంతరం బూత్ లెవల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిటి హరిచంద్రప్రసాద్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు మహమూద్ అలీ, రవిందర్‌రెడ్డితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బూత్ ఆఫీసర్లు, రెవెన్యూ సిబ్బంది, అంగనివాడీ టీచర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పోరాట ఫలితమే రైతు రుణ మాఫీ

## మాజీ మంత్రి సంభాని



పెనుబల్లి రూరల్, ప్రభాతవార్త: కాంగ్రెస్ అలుపెరగని పోరాటాలు చేయడం వల్లే రైతులకు రుణ మాఫీ అయిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో బూత్ కమిటీల సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రతి 10 బూత్‌లకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి బూత్‌కు ఒక ఇంచార్జి చొప్పున నియమిస్తున్నట్లు వారు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా రైతు డిక్లరేషనర్, యూత్ డిక్లరేషన్‌ను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేస్తామని, కౌలు రైతుకు సంవత్సరానికి రూ. 15 వేలు ఇస్తామని, భూమి లేని ఉపాధి హామీ కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తుందని అన్నారు. గ్యాస్ బండ రూ. 500 లకే అందిస్తుందని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి రూ. 5 లక్షలు అందజేస్తామని, 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు ఎలక్ట్రికల్ స్కూటీ అందిస్తుందని, మొదటి సంవత్సరంలో రూ 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేస్తుందని , పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెలికాని రాజబాబు, ఉపాధ్యక్షుడు వడ్డమూడి కృష్ణయ్య, మేకతొట్టి కాంతయ్య, చిలుగు బత్తుల చెన్నారావు, జిల్లెల నర్సింహస్వామి, బొర్రా రవి, కాకా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ మార్చాలని తహసీల్దార్‌కు వినతి

పెనుబల్లి రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పెనుబల్లిలో ఎలక్షన్ నిర్వహించే పోలింగ్ బూత్‌ను మార్చాలని కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరావు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇప్పుడు ఉన్న పోలింగ్ కేంద్రం చుట్టూ అధికార పార్టీ నాయకులు నివాముండటం వల్ల ప్రజా స్వామ్య బద్ధంగా జరగాల్సిన ఎన్నికలను ప్రలోభాలకు గురిచేస్తూ ఓటర్లను ఇబ్బందులు పెడుతున్నారని, ఎన్నికలు సజావుగా జరగాలంటే గతంలో ఎన్నికలు జరిగిన ప్రాథమిక పాఠశాల నుంచి పోలింగ్ బూత్‌లను ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మార్చాలని ఆయన కోరారు.

## ఎంబీబీఎస్‌కు ఇద్దరు విద్యార్థినుల ఎంపిక

తల్లాడ, ఆగస్టు 24, ప్రభాతవార్త





స్థానిక యూనివర్సల్ పాఠశాలలో చదివిన ఇద్దరు విద్యార్థినులు ఎంబీబీఎస్‌లో సీటు సంపాదించారు. మల్లారంకు చెందిన అయినాల సుశ్మిత సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, యూనివర్సల్ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకు చదివి, నీట్ పరీక్ష రాయగా ఎంబీబీఎస్‌కు ఎంపిక కాగా కరీంనగర్ ప్రభుత్వ కళాశాలలో సీటు సంపాదించింది. అలాగే తల్లాడకు చెందిన డి. తేజశ్వి ఇదే పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకు చదివి ఎంబిబిఎస్‌కు ఎంపికై ఖమ్మం ప్రభుత్వ కళాశాలలో సీటు దక్కించుకుంది. ఈ సందర్భంగా యూనివర్సల్ పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ అయిన టికె. ప్రసన్నన్, మేరి సోఫియాలు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన ఇద్దరు విద్యార్థినులు ఒకేసారి ఎంబీబీఎస్‌కు ఎంపిక కావటమే గాక ఫ్రీ సీట్ సంపాదించటం గర్వంగా ఉందని, ప్రతి విద్యార్థినీ విద్యార్థి కూడా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను, ఉపాధ్యాయుల కృషిని నెరవేర్చినప్పుడే గుర్తింపు లభిస్తుందని కొనియాడారు.

## చంద్రయాన్ విజయవంతం పట్ల అన్నారుగూడెం విద్యార్థుల హర్షం



తల్లాడ, ఆగస్టు 24, ప్రభాతవార్త

చంద్రయాన్-3 విజయవంతం కావటం పట్ల మండల పరిధిలోని అన్నారుగూడెం ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్కూల్లో ఇస్రో ఆకారంలో కూర్చొని తమ హర్షాన్ని ప్రకటించారు. శాస్త్రవేత్తలు, మేధావులు చేసిన ప్రయత్నాలను హర్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లాడ పీహెచ్‌సీను సందర్శించిన డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్



తల్లాడ, ఆగస్టు 24, ప్రభాతవార్త

మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేటివ్ (బోదకాలు) నివారణ కార్యక్రమంలో భాగంగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మల్లారం గ్రామాన్ని గురువారం ప్రోగ్రాం డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ పర్వీన్ సుల్తాన్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా వీరు వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్‌ను బోదకాలు నివారణ మందుల కార్యక్రమం ఏ విధంగా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. సంబంధిత యాక్షన్ ప్లాన్, రిపోర్టులు, రికార్డులను క్షేత్ర పరిశీలనలో భాగంగా మల్లారం గ్రామాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్, జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ నరసింహారావు, మల్లారం వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, సిహెచ్ఓ భాస్కర్, సూపర్‌వైజర్ కొత్త పెద్ద పుల్లయ్య, ఎఎన్ఎం జ్యోతి, టిబి సూపర్‌వైజర్ సురేష్, ఆశా కార్యకర్త కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ రాష్ట్ర శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

తల్లాడ, ఆగస్టు 24, ప్రభాతవార్త



ఈ నెల 25, 26, 27 తేదీలలో హన్మకొండ జిల్లాలో జరిగే డివైఎఫ్ఐ రాష్ట్ర శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ తల్లాడ మండల కార్యదర్శి సత్తెనపల్లి నరేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ క్లాసులను డివైఎఫ్ఐ అఖిల భారత కార్యదర్శి హిమాఘ్నరాజ్ భట్టాచార్య ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. యువతని చైతన్యవంతం చేయటానికి ఈ తరగతులు ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరు తరగతులను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. తల్లాడ మండలం నుండి 20 మంది హాజరవుతారని ఆయన తెలిపారు.

## విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

జాజిరెడ్డిగూడెం 24 ప్రభాతవార్త

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల వైస్ ఎంపిపి మారిపెద్ది భవాని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపురం జడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయులు, ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.




## ఓటర్ల జాబితాను పరిశీలించుకోండి

కల్లూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త



ప్రతి ఓటరు ప్రతి గ్రామంలో ఉన్న పాఠశాల, గ్రామ పంచాయితీ గోడలకు ఓటర్ల జాబితాను ప్రదర్శించినట్లు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. తమ తమ పేర్లను పరిశీలించుకుని చేర్పులు, మార్పులు ఉన్నట్లైతే శని, ఆదివారాల్లో గ్రామపంచాయితీ కార్యాలయాలు, పాఠశాల ఆవరణలలో చేర్పులు, మార్పులకు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారని తహశీల్దార్ తెలిపారు. కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.


## బత్తులపల్లిలో ఆరోగ్య వైద్య శిబిరం



కల్లూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు నవ్యకాంత్ వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు బిపి, షుగర్, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, పరిసరాలు, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, తరుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇంటి ఆవరణలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా దోమలు పెరుగుదలకు అవకాశం లేకుండా, దోమలు కుట్టకుండా, పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సీహెచ్ రేవతి, సూపర్‌వైజర్ విజయశ్రీ, ఆరోగ్య కార్యకర్త షేక్ సమీనా, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ మహిళకు లయన్స్ క్లబ్ చేయూత



కల్లూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త

కల్లూరులో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్రూం ఇంట్లో నివాసముంటున్న బైరి సరిత కు ఇటీవల కాలంలో క్యాన్సర్ వ్యాధి సోకింది. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న బాధిత మహిళ హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉంది. ఆరోగ్యం సహకరించక ఏ పని చేయని ఆ మహిళ కేవలం ఒంటరి మహిళ ఫించన్‌తోనే తన కూతురుతో కలిసి జీవనాన్ని కొనసాగిస్తుంది. నిరుపేద కుటుంబంలో ఉన్న ఆమె వైద్య ఖర్చులకు డబ్బులేక అవస్థలు పడుతున్న విషయాన్ని ఈ నెల 17వ తేదీన పత్రికల్లో దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న క్యాన్సర్ బాధిత మహిళ అనే కథనాన్ని గమనించిన కల్లూరు లయన్స్ క్లబ్ సభ్యులు, వారి మిత్రులు ముందుకొచ్చి తమ వంతుగా రూ. 6 వేలు ఆర్థిక సహాయంతో పాటు పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ చలువాది నగేష్, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దారా సురేష్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లంక అప్పల్నాయుడు, ట్రెజరర్ రాయల సత్యనారాయణ, లయన్స్ క్లబ్ మెంబర్ ఐ. రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం

*తిరుమలాయపాలెం, ఆగస్టు 24, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు గురువారం పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గం 4మండలాల కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు కార్యకర్తలతో భారీ ఎత్తున 200కార్ల ర్యాలీతో హైదరాబాద్‌లోనే గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం ధరఖాస్తు చేసుకునేందుకు తన అనుచరులతో పయనమైయ్యారు. తొలిత తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... ఎంతో మంది విద్యార్థుల బలిదానాలను చూసి చలించిపోయిన ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తే తెలంగాణ



రాష్ట్రంలో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వెంటనే రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ అన్నివర్గాలు న్యాయం చేకూరుతుందని అన్నారు. 3నెల్లలో ఎన్నికలు జరగనున్నందున సైనికులు లాగా పనిచేసే కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన కోరారు. పాలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, పోట్ల కిరణ్, జూలకంటి సాగర్‌రెడ్డి, గోళ్ళ



లింగయ్య, వత్తి నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌ర, ఎంపీటీసీ పాషా, నాయక్, మాజీ సర్పంచ్ సంద్ర వెంకటేశ్వర్లు, వివిధ గ్రామ కాంగ్రెస్ వెంకటరమణ, ఎల్లయ్య, నాయకులు ఆశీర్వాదం ఖాదర్ నిజం భద్రు మోతీలాల్ దుబాకుల ప్రదీప్, హనుమంతు, పతన మల్లయ్య, మాల్సూర్, ఎన్ఎస్‌యుఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్, యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్, సోషల్ మీడియా మండల చైర్మన్ చందు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు నాగేష్, రాజేందర్, సాయి, గురుమూర్తి, రమేష్, వేణ/, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మేళ్ళచెరువు మండలంలో రూ.33 కోట్ల 3 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు

*మేళ్ళచెరువు ఆగస్ట్ 24 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండలసర్వ సభ్య సమావేశంలో ఎంపిడివో మహ మ్మద్ ఇసాక్ హుసే న్, పంచాయితీరాజ్ ఏఈ రంగరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో రోడ్లు, గ్రామపంచాయితీ భవన నిర్మాణములు, అంగన్‌వాడీ కేంద్ర భవననిర్మాణములు, మన ఊరు, మన బడి పాఠశాల అభివృద్ధి పనులు, స శ్మశానవాటికలు, ఇంకా వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలకు రూ.33 కోట్ల 3లక్షల 94వేల నిధులతో పనులు జరుగుతున్నాయని వివరించారు. ఎస్‌డిఎఫ్ రూ.2కోట్ల 81లక్ష, జిపి భవనములు రూ.80లక్షలు, ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ రూ.2కోట్ల 57లక్షలు, సిడిపి రూ.35 లక్షలు, ఎంపి ల్యాండ్స్ రూ.19లక్షలు, ఎస్‌పిఎస్‌డిఎఫ్ మరియు సిఆర్ఆర్ రూ.6కోట్ల 33లక్షల 40వేలు, మండల జనరల్ ఫండ్ రూ.49లక్షల 67వేలు, జిల్లా పరిషత్ ఫండ్స్ రూ.48లక్షల 50వేలు, డిఎంఎఫ్‌టి రూ.15కోట్ల 66లక్షల 75వేలు, వైకుంఠదామాలు (క్రిమిటోరియా) రూ.1 కోటి 63లక్షల 80వేలు, ఎంఎంబి రూ.95 లక్షల 60వేలు మొత్తం రూ.33కోట్ల 3లక్షల 94వేల నిధులు, 398 పనులకు మంజూరు గురించి ఇందులో 329 పనులు పూర్తి అయినవని, ఇంకా 64 అభివృద్ధి పనులు చేయాల్సి ఉన్నాయని వివరించారు. మండల విద్యాధికారి భూక్యసైదానాయక్, పశువైద్యాధికారి డా.ఉషారాణి, తహసిల్దార్ జ్యోతి, మండల వైద్యాధికారి డా.వేణుగోపాల్‌నాయక్, విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ, మిషన్ భగీరథ అనిల్, ఇస్మాయిల్, ఏపీఎం శ్రీనివాస్, ఏపివో శైలజ, సాంఘిక సంక్షేమ హాస్టల్ అధికారి భాస్కర్, ఆర్అండ్‌బి ఏఈ శివకుమార్, ఎంపివో కందుల వీరయ్య, మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, తమ తమ శాఖల ప్రగతి నివేదికలను వివరించారు. ఈ సభలో జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, గార్లపాటి వాసుదేవరావు, రామకృష్ణ, రహమాన్‌తోపాటు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వాన్ని బలపరచాలి



*పెన్‌పహాడ్, ఆగస్టు 24 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పాండిచ్చేరి బిజెపి ఎమ్మెల్యే అశోక్‌బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్‌లో మండల పార్టీ అధ్యక్షుడు పోకల రాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రవాస్ యోజన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. భారత ప్రజలను కరోనా లాంటి వ్యాధి కాలంలో కంటికి రెప్పలా కాపాడుకున్న ఘనత మోదీదేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఉచిత పథకాలతో మభ్యపెట్టిత మోసం చేస్తుందన్నారు. ప్రజలు ఇప్పటికైనా తెలుసుకుని బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోదీని బలపరచాలని కోరారు. 27న ఖమ్మంలో జరిగే అమిత్‌షా సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు సంకినేని వరుణ్‌రావు, జిల్లా కార్యదర్శి నలిగంటి వీరేందర్, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు కట్కూరి కార్తీక్‌రెడ్డి, మండల ఇంచార్జి పోకల వెంకటేశ్వర్లు, నాయకులు చెన్ను రమణారెడ్డి, బొలిశెట్టి భిక్షమయ్య, సునావత్ నరహరి, తూముల సాయి, గూడపూరి శ్రీనివాస్, చామకూరి వెంకటేష్, ఎగ్గడి సతీష్, ఈశ్వరయ్య, మీసాల శ్రీరామ్, ఒగ్గు రాములు, షేక్ బాష, వెంకన్న, మట్టయ్య, సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు అన్యాయం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం

*సూర్యాపేట రూరల్, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వంలో బిసిలకు తీరని అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యయాదవ్ అన్నారు. నల్లగొండ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం బీసీలను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.



ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిసిలకు 50 శాతం రిజర్వేషన్ అని చెబుతూ నాటి నుండి అన్యాయం చేస్తూనే ఉందన్నారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్రంలోని బిసిలు కండ్లు తెరచి రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో బిసిల భారీ బహిరంగ సభను నిర్వహించ బోతున్నామని తెలియజేశారు. బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరగాలంటే వట్టే జానయ్యయాదవ్ లాంటి నాయకులకు అవకాశం ఇస్తేనే తప్ప మనకు న్యాయం జరగదని ఇస్తే ప్రజలు ప్రజలు వట్టె జానయ్యను ఎమ్మెల్యే చూడాలనుకుంటున్నారని ఆయన అన్నారు.




## స్వీపర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



*నేలకొండపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:*

పాఠశాలల స్వీపర్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. పాలేరు అసెంబ్లీ స్థానం కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం 200 కార్లతో ర్యాలీగా హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు వెళ్తూ గురువారం నేలకొండపలి లోని పిహెస్సార్ సెంటర్ నందు రిలేనిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌ల శిభిరాన్ని ఆయన సందర్శించి మద్దతును సంఘీభావంను తెలిపారు. రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 60 రోజులుగా పాఠశాలల స్వీపర్‌లు సమస్యల పరిష్కారం కోసం దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఆయన అన్నారు. పాఠశాలల స్వీపర్‌లను రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పాఠశాలల స్వీపర్‌ల సమస్యలను తక్షణమేపరిష్కరిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌ల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే.ఇమామ్‌ఖాదర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్లావత్ బాల్యా, నాయకులు బి.రాములు, ఎస్‌కే.హుస్సేన్, అంజయ్య, సుక్య పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం




*నేలకొండపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి లోని ఆర్‌సిఎం చర్చి నందు గురువారం జరిగిన ఉచిత వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో దాదాపు వంద మంది రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. దాదాపు 50శాతంకే మందులను విక్రయించారు. ప్రతి నెల నాలుగవ గురువారం ఆర్‌సిఎం చర్చి నందు ఉచిత వైద్య శిభిరం జరుగుతుందని, ఈ వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌సిఎం చర్చి ఫాదర్ సెబాస్టియన్ చెప్పారు. మరింతగా వివరాల కోసం సెల్ నెంబర్ 9492864685 ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పగిడికత్తుల రాంబాబు, పుష్ప, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ 3లో పాల్గొన్న నేరేడుచర్లవాసి

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త*

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చంద్రయాన్ 3 విజయవంతంగా చంద్రుడి దక్షిణ ధృవంపై ప్రజ్ఞాన్ రోవర్‌నచంద్రునిపై దింపిన ఇస్రో శాస్త్రవేత్తల బృందంలో నేరేడుచర్లకు చెందిన సహకార సంఘంలో పని చేస్తూ ఉద్యోగవిరమణ చేసిన వేనేపల్లి సత్యనారాయణరావు లలిత దంపతుల కుమారుడు వేనేపల్లి శ్రవణ్‌కుమార్ పాల్గొన్నాడు. శ్రవణ్‌కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ స్పేస్‌సెంటర్‌లో లాంచ్ వెహికల్ ట్రాకింగ్ నెట్‌వర్క్స్, స్పేస్ డెబ్రి స్టార్ట్ రాడార్ సిస్టం నెట్‌వర్క్స్, శాటిలైట్ డిజైనర్‌గా పని చేస్తూ ప్రమోషన్‌పై బెంగుళూరులోని ఇస్రో టెలిమెట్రి టాకింగ్ కమాండ్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. అంతరిక్ష పరిశోధన సంస్థలో 14 సంవత్సరాల అనుభవం కలదని, బుధవారం ఇస్రో చేపట్టిన చ oద్రయాన్ 3లో ల్యాండింగ్ ఆపరేషన్‌లోకీలక టీంలో మెంబర్‌గా పని చేసినట్లు తెలిపారు. 2015లో ఇస్రో ఎక్స్‌లెంట్ అవార్డుతోపాటు 2017లో యంగ్ సైంటిస్ట్ అవార్డ్ అందుకున్నట్లు శ్రవణ్‌కుమార్ తెలియజేశారు.

# దేశంలో అభివృద్ధిలో తెలంగాణనే తలమానికం

**-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**-రూ.135 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పువ్వాడ...**



**కొత్తగూడెం, ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విస్తృతంగా పర్యటించారు. కొత్తగూడెం జిల్లా కేంద్రం, రామవరం, పాల్వంచలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ రూ.75.25కోట్లు, పాల్వంచ మున్సిపాలిటిలో రూ.60కోట్లు మొత్తం రూ.135.25 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కొత్తగూడెం పురపాలక సంఘం పరిధిలోని 6వ వార్డులో నిర్మించనున్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కొత్తగుడెం జిల్లా కేంద్రం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు కొత్తగూడెం పురపాలక సంఘం పరిధిలో 1వ వార్డు నుండి 36వ వార్డులలో డిఎమ్ఎఫ్ నిధులతో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల పైలాన్‌ను ఆవిష్కరించారు. కొత్తగూడెం జిల్లా పురపాలక సంఘం పరిధిలోని 36వ వార్డు స్టేషన్ రోడ్ నందు ఆంధ్ర బ్యాంక్ నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు, చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి మరియు రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేశారు. పాల్వంచ పట్టణ కేంద్రం నవభారత్ వద్ద రూ.60కోట్లతో చేపట్టునున్న వివిధ అభివృద్ధి పనుల పైలాన్‌ను మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ .. 75 సంవత్సరాలలో రూ.75కోట్లతో అభివృద్ధి పనుల కోసం కేటాయించిన సందర్భాలు లేవని, కేవలం అభివృద్ధి కోసమే కోట్ల రూపాయల శిలాపలకలు లేవని, పాల్వంచలో రూ.60కోట్లు, కొత్తగూడెంకు రూ.75.25కోట్లు మొత్తం రూ.135.25కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం సంతోషకరమని అన్నారు. ఎమ్మెల్యే వనమా....నేను కలిసి శంకుస్థాపనలు చేసే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వార్డుల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఏ ప్రభుత్వంలో అయినా వచ్చాయా..? ఎవరైనా ఇచ్చారా..ఇది కేవలం తెలంగాణ ప్రభుత్వంతోనే సాధ్యమైంది. కొత్తగూడెం ప్రజలకు ఎమ్మెల్యే వనమా ఉండటం వరం ప్రజలు కోసం ఇన్ని కోట్లు తీసుకురావడం వారికే సాధ్యమైంది. పాల్వంచలో రూ.60కోట్లు, కొత్తగూడెంలో 75 కోట్లు నాతో శంకుస్థాపన చేయించారు. ఇన్ని నిధుల ఎప్పుడూ చూడలేదు. కొత్తగూడెంలో పేరులోనే కొత్త ఉండేది...ఊరిలో లేదు....ముఖ్యమంత్రి కేసిఆర్ వార్డుల అభివృద్ధి కోసం నీళ్ల పారబోసినట్టే నిధులు పోస్తున్నారు. ప్రజలకు అన్ని సౌకర్యాలు, సెంట్రల్ లైటింగ్‌లు, సెంట్రల్, డివైడర్‌లు, రోడ్లు, కాల్వలు, పార్కులు, ఇలా అనేక పనులకు నిధులు బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, రాబోయే రోజుల్లో కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలుగా కలిసిపోతాయి. అంతటి అభివృద్ధి త్వరలోనే జరుగుతుందని, ముఖ్యమంత్రి కేసిఆర్ గారు నిన్న మెదక్‌లో చెప్పిన విధంగా ప్రజలు నిబ్బరంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని, పాలనను మళ్ళీ ఎన్నుకోవాలని, కొత్తగూడెం అభివృద్ధి జరగాలంటే ఇక్కడ వనమాను గెలిపించాలని బిఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టాలని ప్రజలను కోరారు.



## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి

**సకాలంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలి...**

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం, ఆగస్టు 24, ప్రభాతవార్త ః**

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత సమయంలో సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో హరితహారం, గృహలక్ష్మీ, బీసీ మైనార్టీలకు ఆర్థిక చేయూత, 2వ విడత దళిత బందు లబ్ధిదారుల ఎంపిక తదితర పథకాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ నెల 26న చేపట్టనున్న మాస్ హరితహారం కార్యక్రమలో భాగంగా తెలంగాణాలో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్య సాధనకు కార్యచరణ చేపట్టాలన్నారు. గృహలక్ష్మీ ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి ఆర్థిక చేయూత పథకాన్ని అమలుకు కార్యచరణ చేయాలన్నారు. 2వ విడత గొర్రెల పంపిణీ కింద మంజూరైన యూనిట్ల సేకరణ వేగవంతం చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. దళిత బంధు పదకం కింద నియోజకవర్గానికి 11వందల మంది లబ్ధిదారుల ఎంపికలో నివాస ధృవీకరణ ఆధార్ కార్డు వివరానలు పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వీవీ అప్పారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి విద్యాచందన, పశుసంవర్ధక జాయింట్ డైరెక్టర్ వేణుమనోహర్, ఈడి ఎస్‌సి కార్పొరేషన్ నవీన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అదికారిణి జ్యోతి, జిల్లా వెల్ఫేర్ అధికారి సుమ, డిఆర్డీఏ ఏపీడీ శిరీష, కలెక్టరేట్ సూపరిటెండెంట్ మధన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు శుభవార్త

**లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగుకి గ్రీన్ సిగ్నల్**

**24 గంటల వ్యవధిలో సిడ్‌లింగ్స్ సరఫరా**

**డివిజినల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఈమధ్యన పోడు పట్టాలు పొందిన గిరిజన రైతులందరూ పామాయిల్ సాగుకి అర్హత పొందారని అశ్వారావుపేట తెలంగాణా నూనెగింజల సమాఖ్య డివిజినల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ వెల్లడించారు. ఫెడరేషన్, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్లు ఆయన వివరించారు. ఎన్నేళ్ళగానో ఈ శుభఘడియకోసం గ్రామీణ ఆదివాసీలంతా ఎదురు చూస్తున్నారని, ఒక్క భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోనే లక్ష ఎకరాల పోడు సాగు లక్ష్యాన్ని పెట్టుకుని విప్లవాత్మక విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన అన్నారు. ఐతే ఇంతపెద్దమొత్తంలో తాము సీడ్‌లింగ్స్ (పామాయిల్ మొక్కలు) సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, వ్యవసాయ బోర్లు-విద్యుత్ కనెక్షన్లు ఉన్న క్షేత్రాల్లో మాత్రమే ఇందుకు సావకాశం ఉంటుందని కృష్ణ వివరించారు. నీరు లేకపోతే పామాయిల్ మొక్కలు ఇవ్వడం కుదరదని, ఈ సదుపాయం ఉన్నవారంతా తమ పోడుపట్టా సర్టిఫికెట్ జీరాక్స్ ప్రతితో పాటు, రైతుబంధు ఐడి ధృవీకరణను ఫీల్డ్‌ఆఫీసర్లకు సమర్పించి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇలా రిజిస్టర్ అయిన కేవలం 24గంటల్లో ఆయా క్షేత్రాలవారికి మొక్కలు సరఫరా చేస్తామన్నారు. డ్రిప్ సబ్సిడీ-ఇతర నిర్వహణా ఖర్చులన్నీ కూడా లబ్ధిదారులకు అందిస్తామన్నారు. ఎకరాకు గరిష్ఠంగా రూ.48వేలకు పైగా ప్రయోజనం ఉంటుదని, కాబట్టి సాగునీటి సదుపాయమున్న ప్రతీ గిరిజన రైతూ పెద్దఎత్తున అటవీప్రాంతాల్లో పామాయిల్ సాగుని ముందుకు తీసుకువెళ్ళాలని, తద్వారా అందరూ ఆర్థికంగా బలపడాలని ఆయన బాలకృష్ణ పిలుపునిచ్చారు.

**లక్ష్యానికి చేరువలో ప్రాసెసింగ్ :**

ప్రస్తుత ఆయిలియర్ ముగింపు నాటికి నిర్దేశించిన గానుగ లక్ష్యాన్ని చేరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ చివరికల్లా అశ్వారావుపేట-అప్పారావుపేట పాయాయిల్ ఫ్యాక్టరీల పరిధిలో 2.80లక్షల మెట్రిక్ టన్నుల ముడిపామాయిల్ గెలల ప్రాసెస్ టార్గెట్ ఉండగా, ఇప్పటికి 2.60 లక్షల టన్నులు ఫ్యాక్టరీకి రీచ్ అయిందన్నారు. మరో నెల రోజులకు పైగా సీజన్ ఉన్నందున, తత్తిమా 20మెట్రిక్ టన్నులు కూడా రావొచ్చని చెప్పారు. నిజానికి ఈ సంవత్సరం కాల మానపరిస్థితులు బాగోలేవని, అంతా ప్రతికూలంగా ఉన్నదన్నారు. జూన్ మాసంలో సకాలంలో వర్షం లేకపోవడం, ఆ తరువాతి రోజుల్లో కూడా ప్రాపర్ రైన్‌ఫాల్ నమోదు కాని ప్రత్యేక వాతావరణం వల్ల తోటల్లో దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయని, పంట కోత విషయంలో చాలా ఆలస్యం జరుగుతున్నదని డివిజినల్ మేనేజర్ పేర్కొంటూ, అయినా నిర్దేశిత లక్ష్యాన్ని చెరుకోబోతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రైతు ప్రయోజనాలకోసం మరిన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని బాలకృష్ణ వివరించారు.

## అన్నిరంగాల్లో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా

**- మణుగూరు మున్సిపాలిటీలో పర్యటించిన ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 ః**



అన్నిరంగాల్లో మణుగూరు మునిసిపాలిటీని అభివృద్ధిచేస్తానని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మునిసిపాలిటీలోని పలుప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. తొలుత మణుగూరు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా పైలాన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం చాకలిఐలమ్మ నగర్‌లో అత్యాధునికమైన దోబీగాట్ ఏర్పాటుకోసం స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. సుమారు రూ.4.50కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం జరుగు తుందని, త్వరలోనే ప్రారంభించడానికి పనులు వేగవంతం చేశామన్నారు. మణు గూరు మునిసిపాలిటీని రూ.25కోట్లతో అబి.వృద్ధి చేసేందుకు నిధులు మంజూరు వచ్చా యని, అన్నివార్డుల్లో అంతర్గతరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తిచేయడం జరుగు తుందన్నారు. ఈ పర్యటనలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.ఎలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ



**కొత్తగూడెం, ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా కలెక్టర్ హాల్ నందు జరిగిన దివ్యాంగులకు పెన్షన్ రూ.3016 నుండి రూ.4016 పెంచిన మంజూరు పత్రాలరు రవాణశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమాం, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. వివిధ శాఖలలో పని చేస్తూ మృతి చెందినవారు పిల్లలకు కారుణ్య నియామకాలు మరియు పంచాయితీ కార్యదర్శుల నియామక పత్రాలు అందజేశారు. జిల్లాలో ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరుచుకున్న నివాసాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ.నెం.58 ద్వారా మంజూరు చేసిన ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జిల్లాలో ఎస్సీ వెల్ఫేర్ ద్వారా అసైన్డ్ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.